ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212, 74343

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

నంపుటి 14
నంచిక 198

విజయవాడ, జనవరి 20, 1974 ఆదివారం

6 పేజీలు
18 పైసలు

123077

BIRTHDAY & WEDDING CAKES
SPECIALISTS
KARACHI BAKERY
మొజాంజాహి మార్కెట్, సిండికేట్ బ్యాంక్ ఎదురుగా, హైదరాబాద్ ఫోన్ : 43502

డాక్టర్.పి.వి.కె.రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్
వైద్యవిద్యాస్ - వైద్యబారు
దురభ్యాసములవలన కలిగిననరముల బలహీనత, నపుంసకత్వము, శుక్లనష్టము, శీఘ్రస్ఖలనము, సుఖవ్యాధులకు శాస్త్రీయ చికిత్సు విదేశీయంత్రములతో ప్రత్యేక-చికిత్సు.
హోస్టుబ్యాకరాకూడా చికిత్సు కలదు
రావ్స్ క్లినిక్
ట్రావెలర్స్ బంగళా రోడ్ తెనాలి - 522201.

రాష్ట్రంలో అభివృద్ధి పథకాలకై కేంద్రంచే వందకోట్ల సహాయం

షట్సూత్ర పథకం క్రింద వాగ్దానం చేసినట్టు శ్రీ బసిరెడ్డి వెల్లడి

ఈ మొత్తాన్ని పరిశ్రమాభివృద్ధికి వెచ్చించడం జరుగుతుందని వివరణ

హైదరాబాద్, జనవరి 19— రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు గాను ఆరు సూత్రాల పథకం క్రింద వందకోట్ల రూపాయల మేరకు ప్రత్యేకంగా సహాయం చేయగలమని కేంద్రం హామీ ఇచ్చినట్టు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ విభాగం 38 వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈ విషయం ప్రకటించారు.

వనరులు. ముడి వనరులు అపారంగా వున్నా కూడా రాష్ట్రం పారిశ్రామికంగా చాల వెనుకబడి వున్నదని అన్నారు.

వందకోట రూపాయలను రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి వ్యయం చేయబడుతుందని శ్రీ బసిరెడ్డి వివరించారు

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పర్చడానికి వెనువెంటనే చర్యలు గైకొనకపోతే రాష్ట్రం కల్లోలాన్ని ముఖ్యంగా విద్యార్థుల నుంచి ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడవచ్చునని, రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి వుండటవలనే ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడడం లేదని అన్న వనరులను ఉపయోగించి రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి పర్చడానికి వ్యవస్థీకృతంగా కృషి చేయాలని అన్నారు.

ఆయిదవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌ను పరిశ్రమలకింద తక్కువ మొత్తాన్ని కేటాయించినందుకు శ్రీ బసిరెడ్డి విచారం వ్యక్తం చేశారు.

"నిరుద్యోగ సమస్య పరిష్కరించాలి"

రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు నిరుద్యోగ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించ లేదు. వేలాది మంది నిరుద్యోగులు రాష్ట్రంలో వున్నారని. ఈ సమస్య పరిష్కారానికి పరిశ్రమల స్థాపన ఒకటే పరిష్కారమని శ్రీ బసిరెడ్డి సూచించారు

పరిశ్రమల అభివృద్ధికి వనరులను సమీకరించాలని నిర్ణయించారని. దీనికి ఎన్నుల విధించాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన చెప్పారు.

పరిశ్రమల అభివృద్ధికి ఇనుము బొగ్గు ముఖ్యమని దేశంలో ఇనుము నిక్షేపాలు. బొగ్గు, పెట్రోల్ వనరులు తగినంతగా వున్నాయని ఆయన చెప్పారు. అయితే వీటిని వెలికితీయడానికి తగు కృషి జరగాలని ఆయన అన్నారు.

వ్యవసాయంలో కొంత అభివృద్ధి వున్నా. ఎరువుల కొరత అవరోధంగా ఏర్పడుతుంది.

"అవినీతి నిర్మూలన"

హెచ్చు జీతాలు పొందే ఇంజనీర్లలో కూడా అవినీతివున్నట్లు పిర్యాదులు రావడం విచారకరమని. ఈ అవినీతి విధానాన్ని నిర్మూలించాలని ఆయన పేర్కొన్నారు.

క్రమించకుండా సంపాదించాలనే దోరణి విద్యావంతులలో కూడా ప్రబలంగా వున్నదని ఇంకా చెప్పాలంటే అట్టివర్గాలలోనే ఇట్టి విధానం ఎక్కువగా కానవస్తున్నదని ఆయన అన్నారు.

ఇనిస్టిట్యూట్ ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షులు శ్రీ హెచ్. ఎస్. శేషగిరిరావు ప్రసంగిస్తూ ఇంధనం సంక్షోభం నివారించడానికి ఇతరత ప్రణాళికను రూపొందించాలని సూచించారు

బొగ్గు నిల్వలను హెచ్చించడానికి తోడ్పడే ఇతరత ఇంధన విధానం అవసరమని ఆయన అన్నారు.

వర్తమాన దేశాలకు దీర్ఘకాల ఆర్థిక సహాయం

పెట్రోలు వనరుల సమస్యను ఎదుర్కొనడానికి అవసరమని రోమ్ సభలో శ్రీ చవాన్ వివరణ

రోమ్, జనవరి 19— తమ పెట్రోలు వనరుల సమస్యను ఎదుర్కొనడానికి వర్తమాన దేశాలకు రాయితీలతో కూడిన దీర్ఘకాలిక ఆర్థిక సహాయం చేయడానికి అవకాశాలు కల్పించాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి చవాన్ వర్తమాన దేశాలను కోరారు.

ఇక్కడ 20 దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రధాన ఆర్థిక మార్కెట్లలో సభ్యులకు స్వల్పకాల ఎరువతి సౌకర్యాలు లభ్యం కావడానికి వీలుగా ప్రత్యేక విధి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన వర్తమాన దేశాలకు ఉపయోగకరం కాదని శ్రీ చవాన్ చెప్పారు.

పెట్రోలు ధరలు ఏకతరంగా పెంచడం వల్ల వర్తమాన దేశాలకు ఎదురైన సమస్యలు స్వల్పకాల ఆర్థిక సహాయ సమస్యకాదు. ప్రధానంగా వనరుల సమస్య అని శ్రీ చవాన్ అన్నారు.

రాష్ట్ర విద్యుత్ బోర్డు కొత్త అధ్యక్షుడు

శ్రీ వార్ల తాతారావును నియమించే సూచన

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19— కేంద్ర జల విద్యుత్ కమిషన్ సభ్యుడు శ్రీ వార్ల తాతారావును శ్రీ కె.వి. శ్రీనివాసప్పకు స్థానే [illegible] నియమించడానికి అవకాశం వుందని తెలుస్తున్నది. శ్రీ శ్రీనివాసరావు ఈ మాసాంతానికి పదవీ విరమణ చేయనున్నారు.

శ్రీ బహుగుణ నామినేషన్ దాఖలు

అహమ్మదాబాద్, జనవరి 19— ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ బారా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు

శాసనమండలి స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి పోటీ

హైదరాబాద్, జనవరి 19— శ్రీ గొట్టిపాటి లక్ష్మీని రాజీనామా వలనంగా ఏర్పడిన శాసనమండలి స్థానానికి కాంగ్రెస్ పార్టీ శ్రీ గాలిబ్లి వెంకటేశ్వర్లును నూతనఅభ్యర్థిగా నిర్ణయించింది

నామినేషనకు ఆఖరు రోజు సోమవారం. గిరిజనుడైన శ్రీ వెంకటేశ్వర్లు 1962-67 మధ్య కాలంలో శాసనసభ్యుడు.

నడిగూడెం స్టేట్ బ్యాంకుపై సాయుధ నక్సలైట్ల దాడి

గ్రామస్థులచే ఏడుగురు దోపిడిదార్ల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19— నల్గొండ జిల్లాలోని మఠంపల్లి సమీపంలో వున్న నడిగూడెం వద్ద స్టేట్ బ్యాంకు బ్రాంచి కార్యాలయంపై నక్సలైట్లు అని అనుమానిస్తున్న ఏడుగురు విన్నదాడి చేసి కాల్పులు జరిపిన తరువాత 4000 వేల రూపాయలతో పరారి అవుతుండగా గ్రామస్థులు పట్టుకున్నారు.

చేతిదాండులు ఉపయోగించి జరిగాయి తలుపులు బద్దలు కొట్టడానికి కూడా వారు ప్రయత్నించారు గ్రామస్థులను భయపెట్టడానికి బ్రేలుడు పిస్తోలును కూడా ఉపయోగించారు

కాని గ్రామస్థులు ధైర్యసాహసాలతో వారిని దాడాపు మూడు కిలోమీటర్లదూరం వెంటతరిమి ఎదుగిరిని ఎదుర్కొన్నారు మొత్తం ధనం నాలుగు రివాల్వర్లు రెండు కత్తులు. ఎది తూటాలు వారివద్ద స్వాధీనం చేసుకున్నారు

ఆ దాడిలో గాయపడిన డ్రైవర్‌ను జవానును చికిత్సకు ఖమ్మంలోని ఆస్పత్రిలో చేర్చారు. వారు కోలుకుంటున్నట్టు తెలుస్తున్నది

నక్సలైట్లను పట్టుకున్నందుకు గ్రామస్థులను ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు నడు ఎదిపేల రూపాయలు బహుమతి ప్రకటించారు.

నక్సలైట్లు స్టేట్‌బ్యాంకు భవనంలోకి నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు ప్రవేశించినట్టు ముఖ్యమంత్రి విలేకరులకు తెలిపారు

సూర్యాపేట డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ వెంటనే ఆ గ్రామం వెళ్ళారు. వరంగల్లు డి. జి. నల్గొండ ఎస్. పి. కూడా ఆ గ్రామానికి బయలుదేరివెళ్ళారు.

దస్తావేజు చేసుకునేందుకు సబ్‌రిజిస్ట్రారు కార్యాలయాన్ని హైదరాబాద్‌నుంచి ఆ గ్రామానికి మార్చారు

నక్సలైట్లు రెండు టాక్సీలలో స్టేట్ బ్యాంకువద్దకు వచ్చినట్టు తెలుస్తున్నది

ఢిల్లీ నర్సుల సమ్మె విరమణ

న్యూఢిల్లీ, జనవరి 19— ఆరు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమించాలని ఢిల్లీ నర్సుల సంఘం నేడు నిర్ణయించింది ఇది వెంటనే అమలులోకి వస్తుంది

ఆ సంఘ ప్రతినిధివర్గం నేటి మధ్యాహ్నం ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. కె. కిస్కూను కలుసుకుని తమ నిర్ణయాన్ని తెలియజేశారు

లోకంతీరు

"కర్నూలులో ఒక తండ్రి తన పిల్లల ఉద్యోగాలకోసం నిరాహారదీక్ష వహిస్తున్నాడట!"

"ఆ బాధ్యత కూడా తల్లిదండ్రులదే అయితే పూర్తి కుటుంబ నియంత్రణ మంచిదేమో!"

భావనగర్‌లో విద్యార్థుల అల్లర్లు : ఉద్రిక్తస్థితి

భావనగర్, జనవరి 19— నగరంలో నేడు పరిస్థితి ఉద్రిక్తంగా వుంది గతరాత్రి నగరంలో పెక్కుచోట్ల విద్యార్థులు రాళ్ళు విసిరి వీధిదీపాలు పగలగొట్టారు.

నిన్నటి ఘటనలలో పెక్కు భవనాలు విద్యార్థుల రాళ్ళదాడిని ఎదుర్కొన్నాయి. ఒక వాలక్యాబిన్, మునిసిపల్ ఆఫీసేవన్ తగులబెట్టారు.

గాంధీస్మృతి ప్రాంతంలో రైల్వేలైన్‌పై అపరాధాలు కల్గించి కాల్లా రైలును అడ్డానికి ఒక గుంపు రాత్రి ప్రయత్నించింది.

నగరంలోని ప్రధాన కూడలులలో పోలీసు కాపలా వుంచారు. ఇవి ఇలా వుండగా కృష్ణనగర్ ప్రాంతంలో అల్లరుకొనసాగుతున్నదని వార్తలు అందాయి.

అహమ్మదాబాద్‌లో విద్యార్థుల ఆందోళన కొనసాగింపు

అహమ్మదాబాద్, జనవరి 19— ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ సమక్షాన విద్యార్థి ప్రతినిధులకు, నగరంలోని కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు మధ్య నిన్న జరిగిన రాజీని నేడిక్కడ జరిగిన విద్యార్థి సమావేశం తిరస్కరించింది.

ఈ సమావేశంలో సుమారు 500 మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం మహోద్రిక్తంగా జరిగింది.

12 రోజులు నుంచి జరుగుతున్న ఆందోళనను నేటి నుంచి విరమించడానికి 33 కళాశాలలు. వాణిజ్యాల విద్యార్థి సంఘాలు ప్రిన్సిపాల్స్ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య నిన్న ఒప్పందం కుదిరింది.

విమానం చార్జీలు ఫిబ్రవరి 1 నుంచి 25 శాతం పెంపుదల

ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రకటన

మద్రాసు, జనవరి 19— ఇంధనం ధరలు, ఇన్సూరెన్స్ రేట్లు ఇతర అదనపు చెల్లింపులకోదగినంతగా పెరగడంవల్ల వచ్చే నష్టాన్ని భర్తీ చేయడానికి వచ్చే ఫిబ్రవరి 1 వ తేదీనుంచి తమ చార్జీలను 25 శాతం పెంచినట్టు ఇండియన్ ఎయిర్‌లైన్స్ నేడు ప్రకటించింది.

నేడిక్కడి జరిపిన ఎత్రికా గోష్ఠిలో ఎయిర్ లైన్స్ చైర్మన్ ఎయిర్ చీఫ్ మార్షల్ పి. సి. లాల్ విమానాల చేసిన ప్రకటనపట్టి కేంద్ర ప్రభుత్వం చార్జీల పెంపుదలకు అధికారం ఇచ్చినట్టు తెలుస్తున్నది

సౌత్ చైనా సముద్రపు దీవులలో సైగాన్, పీకింగ్ సేనల పోరాటం

సైగాన్, జనవరి 19— దక్షిణ వియత్నాంలో దానాంగ్‌కు సుమారు 320 కిలోమీటర్ల దూరంగల సౌత్ చైనాసీలోని వివాదగ్రస్తమైన పారాసెల్ గ్రూప్ దీవులలో చైనా, దక్షిణవియత్నాం ఎదాతిదళాలమధ్య నేడు పోరాటం ప్రారంభమైంది.

పోరాటం నేలమీద, సముద్రం మీద కూడా ప్రారంభమైంది. ఒక చైనీస్ గస్తీనౌకను ముంచివేసినట్టు సైగాన్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

సైగాన్ సైనిక ప్రతినిధి సోమవారం ప్రకారం దక్షిణ వియత్నాం నౌకా బలం మరొక చైనీస్ గస్తీ నౌకను ధ్వంసం చేసినట్టు తెలుస్తున్నది.

ఈ పోరాటంలో మరుగుడు వియత్నామీజ్ సైనికులు తప్పిపోయినట్టు దన్‌కన్ దీవి వద్ద జరిగిన పోరాటంలో ఇద్దరు గాయపడినట్టు సైగాన్ సైనిక ప్రతినిధి ప్రకటించాడు.

చైనా వైపున నష్టం వెంటనే తెలియరాలేదని వివరించాడు

ఆధునిక మారణాయుధాలతో, రాడార్లతో నడిచే రాకెట్ డిస్ట్రాయర్లతో సహా మొత్తం 11యుద్ధనౌకలను చైనా మోహరించిందని సైగాన్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

ఇంతకు ముందు దక్షిణచైనా సముద్రంలోని అర్సి పెలాగో ప్రాంతానికి ఎనిమిది యుద్ధనౌకలను చైనా పంపించింది. వాటిని అడ్డు దక్షిణవియత్నాం గన్‌బోట్స్ ద్వితీయ ప్రపంచ యుద్ధంలో ఉపయోగించిన రెండు కోస్టల్‌కట్టర్స్ వెంబడించినట్టు కూడా ప్రకటించింది.

మూడు సైగాన్ నౌకలు మునిగినట్లు వార్త

మూడు దక్షిణ వియత్నాం నౌకలు కూడా మునిగిపోయి వుండవచ్చునని ధ్రువీకరించడమని వార్తల వల్ల తెలుస్తున్నది.

దక్షిణ వియత్నాం డెస్ట్రాయరు ట్రాన్ ఖషదు చైనీస్ గస్తీబోటుపై ముంచివేసిందని. ఆ గస్తీ బోటులో 50 60 మంది చైనీస్ సైనికులు వున్నారని సైగాన్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

నాగభూమి ముఖ్యమంత్రి పోటీలేకుండా ఎన్నిక

గౌహతి, జనవరి 19— తాడు పోటీ చేస్తున్న నియోజక వర్గాలలో ప్రత్యర్థుల నామినేషన్ ఉపసంహరణకు అధికారులు తిరస్కరించడంతో అసెంబ్లీకి నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ హోకిషెవహా ప్రతిపక్ష ఐక్య ప్రజాస్వామిక ఫ్రంట్ అభ్యర్థి ఒకరు పోటీ లేకుండా ఎన్నికయ్యారు పీఠంకలిగింది.

నాగభూమిలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ ఉపసంహరణకు దాఖలు చేసే గడువు రెండు రోజుల క్రితం ముగిసింది.

పీకింగ్‌నుంచి రష్యన్ దౌత్యోద్యోగుల బహిష్కరణ

గూఢచారి కార్యకలాపాలు చేస్తున్నారన్న ఆరోపణపై

హాంకాంగ్, జనవరి 19— గూఢచారి కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్న ఆరోపణపై చైనా నేడు అయిదుగురు సోవియెట్ దౌత్యోద్యోగులను బహిష్కరించినట్టు నవ చైనా వార్తా సంస్థ తెలియజేసింది.

చైనా ఉప విదేశాంగ మంత్రి యు చావ్ నేడు సోవియెట్ రాయబారిని, తన కార్యాలయానికి పిలిపించి అయిదుగురు దౌత్యోద్యోగులను దేశంనుంచి బహిష్కరించాలని తన ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు.

సోవియెట్ దౌత్యోద్యోగుల ప్రవర్తన పట్ల నిరసన లేఖను కూడా ఆయన అందజేశారు.

బహిష్కరింపబడినవారు :

సోవియెట్ దౌత్య కార్యాలయంలో మొదటి కార్యదర్శి ఎ. ఐ. మార్చెంకో. ఆయన భార్య. మూడవ కార్యదర్శి పెమెనోవ్, ఆయన భార్య. సైనిక సలహాదారు కాలిసోవ్.

ఈజిప్టు-ఇజ్రాయెల్ ఒప్పందంపట్ల ఇండియా హర్షం

న్యూఢిల్లీ, జనవరి 19— ఈజిప్టు ఇజ్రాయెల్ మధ్య సైనిక దళాల ఉపసంహరణకు సంబంధించి కుదిరిన ఒప్పందం విస్తృతమైన సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించడంలో తొలడుగే పరిణామమని ఇండియా వ్యాఖ్యానించింది

ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణకు పాక్షికంగా అయినా నాంది జరిగిందనడానికి ఇది సూచన అని అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

ఇండియాలో మొదటి కొరియా రాయబారి

న్యూఢిల్లీ, జనవరి 19— కొరియా డెమోక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ మొట్టమొదటి రాయబారి శ్రీ యుసంగ్‌జిన్ నేడిక్కడ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి తన రాయబార పత్రాలను సమర్పించారు.

రాజాజీ, కాకాని ప్రభృతుల స్మృతికి రాష్ట్ర ఉభయ శాసనసభల జోహార్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19— రాష్ట్ర ఉభయ శాసనసభలు నేటి గత సంవత్సరం మృతిచెందిన మాజీ గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి, ఆంధ్రోద్యమం ఉద్ధృతంగా చేపడుతున్న తరుణంలో అసువులు బాసిన శ్రీ కాకాని వెంకటరత్నం గార్లకు జోహార్లు అర్పించాయి.

వారితోపాటు ఇటీవల కాలంలో మరణించిన మాజీ పద్దులు ప్రముఖ వృద్ధ కాంగ్రెసువాది శ్రీ కల్లూరి సుబ్బారావుగార్ల మృతికి కూడా సంతాపం ప్రకటించాయి

శ్రీమతి భారతీదేవి రంగాతో సహా ఆరుగురి మృతివల్ల శాసనమండలి సంతాపం ప్రకటించింది మాజీమంత్రులు శ్రీయుతులు అరిగె రామస్వామి, ఎ. బలరామిరెడ్డిగార్ల మృతికి శ్రీయుతులు డి. ఆంజనేయులు నాయుడు, టి. చంద్రశేఖరరెడ్డి కోరిం అన్నదాత మాదవరావు, పెద్దయ్యనాయుడు, వి వి శేషారెడ్డి, దిగవల్లి వీరాస్వామి అడ్డాకుల లక్ష్మయ్యల మృతిపట్ల సంతాపం తెలుపుతూ సభానాయకుడు శ్రీ జలగం వెంగళరావు ప్రతిపాదించిన తీర్మానాలను సభ ఆమోదించింది.

ఉభయ సభలలోను ఈరోజు కార్యక్రమం పూర్తిగా సభాధ్యక్షులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాలపై పద్దులు చేసిన ప్రసంగాలలోనే సరిపోయింది. తీర్మానాలు పద్దులు ఆమోదించిన తరువాత సభలు సోమవారం వరకు వాయిదాపడ్డాయి.

శ్రీ రాజగోపాలాచారి మరణంపై సంతాపం ప్రకటిస్తూ శాసనసభలో తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సదా నాయకుడు శ్రీ జలగం వెంగళరావు రాజాజీని ఈ శకమొలో జన్మించిన మహాపురుషులు అని. అగ్రగామకులలో ఒకరని వర్ణించారు. ఆయన అసుదైన ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి అవసరం వచ్చినపుడు మహాత్మా గాంధీని కూడా ఎదిరించి కాంగ్రెసును వదిలి పెట్టి పోయారని. ఆయన పూర్వాయుర్దాయం కలిగిన పుణ్యపురుషులని శ్రీ వెంగళరావు జోహార్లు అర్పించారు

శ్రీ కాకాని వెంకటరత్నం హత్యారణం పట్ల సంతాపం తెలిపే తీర్మానం ప్రవేశపెడుతూ శ్రీ కాకాని ప్రజాసేవలో యావజ్జీవితం గడిపిన మహానుభావునిగా అభివర్ణించారు.

ఆయన గురించి తెలియనివారు ఆంధ్రప్రదేశ్‌లోనే లేరు. చాల పట్టుదలగల మనిషి. కృష్ణాజిల్లా బోర్డు అధ్యక్షుడుగా ఆయన విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేసి జిల్లా స్వరూపాన్నే మార్చివేశారు అని ముఖ్యమంత్రి అన్నారు

శ్రీ కాకాని ప్రజాసాయకుడుగా రాష్ట్రంలో పంచి పేరు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. శ్రీ కాకాని మరణంపట్ల సంతాప తీర్మానంపై ప్రసంగిస్తూ ఇటువంటి ఎత్తి నాయకులు కాకాని అనుసరించిన మార్గము అనుసరించిన వైఖరి గురించి విపరించారు

శ్రీ డి. వెంకటేశం (ఎస్ డి ఎస్.) మాట్లాడుతూ శ్రీ కాకాని ఆంధ్రోద్యమంలో తన ఆరోగ్యాన్నికూడా లక్ష్యపెట్టకుండా తాను నమ్మిన ధ్యేయంకోసం చివరివరకు పాటుపడుతూ ప్రాణాలు విడిచారని. అయితే ఆయన అనుచరులు శ్రీ కాకాని చిత్రపటాన్ని తుష్టాజలాలలో నిమజ్జనంచేసి ఆంధ్ర రాష్ట్రాన్ని మంటకలిపారని ఎత్తిపొడిచారు.

శాసనమండలి జోహార్లు

రాష్ట్ర శాసనమండలిలో రాష్ట్రమీడియం ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు శ్రీ పి రాజగోపాలాచారి శ్రీ కాకాని వెంకటరత్నం, కౌన్సిల్ మాజీ డిప్యూటీ చైర్మన్ శ్రీ ఎర్రం సత్యనారాయణ, శ్రీమతి జి భారతీదేవి డాక్టర్ ఎ ఎల్. నారాయణ, శ్రీ సి. హనుమంతరెడ్డి గార్ల మృతికి సంతాపం తెలిపే తీర్మానాలను ప్రతిపాదించారు.

కౌన్సిల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు విపక్ష రాజకీయ పార్టీ నాయకులు మరణించిన నాయకుల సేవలను ప్రస్తావించి వారి సేవానిరతికి జోహార్లు అర్పించారు

శ్రీ కంపాల సూర్యప్రకాశరావు (బాల) మాట్లాడుతూ కాకాని వెంకటరత్నంగారికి విజయవాడలో ఒక స్మారకచిహ్నం నెలకొల్పాలని ప్రభుత్వానికి సూచించారు

కౌన్సిల్ చైర్మన్ శ్రీ కొట్టు రామస్వామి పద్దులు వెల్లడించిన అభిప్రాయాలతో తాను ఏకీభవిస్తున్నట్టు తెలియచేశారు.

కౌన్సిల్ పద్దులు సంతాప తీర్మానాలను ఆమోదిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

అనంతరం కౌన్సిల్ సమావేశం సోమవారం వరకు వాయిదా పడింది

ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకుడు శ్రీ రంగాదాసు శ్రీ కాకాని ఏ ఆశయం కోసం బలిపోయారో. ఆ ఆశయాన్ని నెరవేర్చేందుకు ఆయన అనుచరులు తీసుకున్న ప్రతిజ్ఞను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. శ్రీ కాకాని అనుగు జాబ్లో నడుస్తామన్నవారు వారి (కాకాని) ఆత్మకు ద్రోహం చెయ్యడం మంచిది కాదని. వారంతా ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.

ఇందుకు సమాధానంగా కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ వీరన్న మాట్లాడుతూ శ్రీ కాకాని అంకితమైన ధ్యేయాన్నే ఆయన అనుచరులు నెరవేర్చారన్నారు. ఒకే రాష్ట్రంలో అందరికీ సమాన హక్కులు వుండాలన్న ధ్యేయం తమదాడు నెరవేర్చ ఎడిందని ఆయన అన్నారు.

ఈ తీర్మానంపై రిపబ్లికన్ పార్టీ పద్దులు శ్రీమతి తత్వారీదేవి ప్రసంగిస్తున్నప్పుడు, సభలో కొంత కలకలం పుట్టింది. ప్రత్యేక రాష్ట్రంకోసం ఆత్మాహుతి చేసుకుంటామని. రాష్ట్రం వచ్చేవరకు హైదరాబాదులో కాలు పెట్టమని ఎన్నో ప్రగల్భాలు ఎరికిన దొంగ నాయకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని. ఆమె హెచ్చరించారు. ప్రజల ప్రాణాలతో హోలీ ఆడవద్దని కూడా ఆమె హెచ్చరించినట్టు. శ్రీ ఎనంత వాగ్వేశ్వరరావు. శ్రీమతి టి. అనసూయమ్మ ప్రభృతులు తీవ్ర అభ్యంతరం చెప్పారు సంతాప తీర్మానంపై చర్చను రాజకీయ ప్రసంగంగా మార్చవద్దని హెచ్చరించారు. అంతటితో శ్రీమతి తత్వారీదేవి తమ ప్రసంగ ధోరణి మార్చుకున్నారు.

రాజాజీ మరణంపట్ల సంతాపం ప్రకటించే తీర్మానంపై ప్రసంగిస్తూ సి పి.ఐ. నాయకుడు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ. తమ పార్టీ ఆయనతో విభేదించినప్పటికీ ఆయన సమగ్ర అభిప్రాయాలపైన గౌరవం వున్నదన్నారు. ఆయన మంచి నడ్డుకోవలసిన విషయాలు ఎన్నో వున్నాయన్నారు

సభాపతి శ్రీ సింగిరి రంగారెడ్డి ప్రసంగిస్తూ, రాజాజీ తమ ప్రజా, విముక్తి, విద్యా నాన్ని అనేక రంగాలో ప్రవర్తించారని అన్నారు గాంధీకి ప్రియమైన దేవాలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ ఆయన

(మిగతా 2వ పేజీలో)

శ్రీ వి. గోపాలరెడ్డి

రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నిక

హైదరాబాద్ జనవరి 19— ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అధ్యక్షుడుగా ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ వి వి గోపాలరెడ్డి తిరిగి ఎన్నికయ్యారు ఆయన ఈ పదవిలో మరొక అయిదేళ్ళకాలం కొనసాగుతారు

అకాడమి వర్కింగ్ కమిటీని ఎన్నిక చేయడానికి ఆయనకు అధికారం ఇచ్చారు. వర్కింగ్ కమిటీ తిరిగి అకాడమి కార్యవర్గ సభ్యులను నామినేట్ చేస్తుంది.

68 సం॥లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యం (రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు)
సాలాంపష్టి సపేదాముస్లి రసతిలు కుంకుమపువ్వు మొ॥ అనేక పుష్టి సమదాయము అన్ని విధములైన బలహీనతలకు పోగొట్టి పుష్టి పుష్టత్వము మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మయినది
220 గ్రా. డబ్బా రు. 5-50. పోస్టేజీ అదనము
పిఠాపురం అండ్ కో. పిఠాపురం, ప్రకాశం జిల్లా
పెద్ద బాట్లాగు. వైద్య సలహా ఉచితము. ఏజెన్సీలు ఇవ్వబడును.

కవిరాజ్ MM సేన్ & కో, మద్రాసువారి తయారు
చ్యవనప్రాశ
ఇది శరీరమందలి సప్తధాతువులను పోషించును. శుక్ర దోషములను హరించి శుక్ర వృద్ధిని చేయును.
A. P. సోల్ డిస్ట్రిబ్యూటర్స్. దేవి ట్రేడర్స్, పులిపాటివారి వీధి — విజయవాడ-1.

1974 జనవరి 20 ఆదివారం	1974 జనవరి 21 సోమవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బ॥ ద్వాదశీ: ఉ॥ 9-19 జ్యేష్ఠ: ఉ॥ 9.07 వర్జ్యం. సా॥ 6-55 నుంచి 7-41 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర పుష్య బ॥ త్రయోదశీ: ఎ॥ 1-15 మూల: పు॥ 11-31 వర్జ్యం. ఉ॥ 9 45 కు రా॥ 10-09 కు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

అభివృద్ధి దిశగా యాత్ర

దేశంలో వెనుకబడిన ప్రాంతాలు ఎన్నో వున్నాయి కాని, ఒకే రాష్ట్రంలో భిన్న ప్రాంతాల మధ్య ఆర్థికాభివృద్ధిలో వ్యత్యాసాలకు ముందుగా ఆంధ్రప్రదేశే నే చెప్పుకోవాలి.

కోస్తా జిల్లాలు, తెలంగాణా, రాయలసీమ- ఈ మూడు ప్రాంతాలలో చివరి రెండు బాగా వెనుకబడినట్టివి. అవి తరచుగా దుర్భిక్షానికి లోనయ్యే ప్రాంతాలు, పరిశ్రమలకు నోచుకోని ప్రాంతాలు, ప్రజలకు జీవనోపాధివనరులు కరవైన ప్రాంతాలు. అంతమాత్రాన సర్కార్ జిల్లాలన్నీ భాగ్యవంతమైనవన్న అభిప్రాయం కూడా పొరపాటే. వాటలో సయితం కొన్ని వెనుకబడిన ప్రాంతాలున్నాయి.

ఆర్థికాభివృద్ధిలో ఈ వ్యత్యాసాలే కడచిన నాలుగైదేళ్లలో రెండుసార్లు మన రాష్ట్రం తీవ్రమైన రాజకీయ సంక్షోభాలకు లోనుకావడానికి ముఖ్యకారణం. ఆంధ్రప్రదేశ్ ఒక రాష్ట్రంగా అవతరించిన తర్వాత రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి పట్ల శ్రద్ధాన్వితమైన కృషి జరగలేదు. ఈలోపమే భిన్న ప్రాంతాల మధ్య వైషమ్యాల రూపంలో వ్యక్తమైంది.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే మొన్న శుక్రవారంనాడు ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ఆవశ్యకతను ప్రధానంగా ఉద్ఘాటించారు. ఏ కొద్దిగానైనా అభివృద్ధి కృషి జరుగుతూవుంటే, అది ఆందోళనల కారణంగా కుంటుపడింది దాదాపుగా స్తంభించిపోయిన అభివృద్ధి కృషిని తిరిగి ప్రారంభించి, చురుకుగా కొనసాగించవలసిన సమయం ఇప్పుడు ఆసన్నమైంది.

అయితే, దురదృష్టవశాత్తు రాష్ట్రానికి ఆర్థికంగా వనరులు అంతగాలేవు. ప్రణాళికల అమలుకు కేంద్రం మామూలుగా రాష్ట్రాలకు ఆర్థిక సహాయంచేస్తూ వుంటుంది. కాని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఈ సాధారణ సహాయంకాక, అదనంగా భారీ ఎత్తున సహాయం చేయవలసిన అవసరం వున్నది. ఈ అవసరాన్నే రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నరు తమ ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు.

రాష్ట్రంలో ఎన్నడో ప్రారంభించి, ఇప్పటికి కూడా పూర్తి చేయడం సాధ్యపడని ఇరిగేషన్ ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి స్కీములు ఎన్నోవున్నాయి. వీటిని పూర్తి చేయడం అయిదవ ప్రణాళికలో ప్రప్రథమ కర్తవ్యం. కాగా, అవి పూర్తి అయిన తర్వాత కూడా రాష్ట్రావసరాలు తీరబోవు. అందువల్ల కొత్త ప్రాజెక్టులను పెక్కింటిని ప్రారంభించడం ద్వితీయ కర్తవ్యం. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోవడానికి, కొత్త పరిశ్రమలను స్థాపించడానికి కావలసిన విద్యుచ్ఛక్తి మనకు లేదు. రాష్ట్రం వ్యావసాయికంగా పురోగమించాలన్నా, విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచడం అవసరం. అందువల్ల రానున్న పంచవర్ష ప్రణాళికలో విద్యుదుత్పత్తిని గణనీయంగా పెంచడం పట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలి. దీనికి అవసరమైన అదనపు సహాయాన్ని కేంద్రం నుంచి సాధించాలి

అయితే, ఒక విషయాన్ని మాత్రం చెప్పక తప్పదు ఎంత మంచి ప్రణాళికలను రూపొందించుకున్నా, ఎంతగా ధనాన్ని గుప్పించినా, వాటిని సమర్థంగా, చురుకుగా, చిత్తశుద్ధితో నిర్వహించకపోతే ప్రయోజనం శూన్యం ప్రభుత్వంలో, పరిపాలనా యంత్రాంగంలో అలసత్వం, అలక్ష్యం, లంచగొండితనం, నిర్మూలించి, వేగంగా అమలుచేస్తున్న ప్రకారంగా కొనసాగించినప్పుడుగాని ప్రజలకు మన ప్రణాళికా పథకాల పట్ల ఉత్సాహం జనించదోడు వాగ్దానాలతో ప్రజలు విసుగెత్తి వున్నారు ఈ నిరుత్సాహాన్ని తొలగించడానికి దీక్ష వహించడం ప్రభుత్వపు తక్షణ కర్తవ్యం.

శ్రీ కాకానికి రాష్ట్ర శాసనమండలి జోహార్లు

(1వ పేజీ తరువాయి)

దేశంలో మొదటిసారిగా అమలు జరిపిన వ్యక్తి అని సభపతి అన్నారు

తీర్మానంపై ఎస్. డి. ఎఫ్ నాయకుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి శ్రీ టి పుచ్చయ్యతప్పరావు. కొండా లక్ష్మణ్, మంత్రులు శ్రీ లక్ష్మణదాస్, ఉల్లా యిబ్రాహీం, కమ్యూనిస్టు పక్షనేత శ్రీ వంగా సత్యనారాయణ, శ్రీయుతులు ఒవాసి, చీకటి పరశురాం నాయుడు, కె రంగాదాసు శ్రీమతి ఈశ్వరీబాయి విజయభామణి పి వి. కె రావు, వి. పాలవెలి, కె సుబ్బారావు, శ్రీమతి డి. కమలాదేవి బాధా ప్రసంగించారు

శ్రీ కాకాని మరణంవల్ల సంతాప తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ వేముల పల్లి శ్రీ కృష్ణ. ఆయనను నిజాయితీపరుడుగాను, పట్టుదలగల మనిషి, ప్రజాక్షేమానికి సంకల్పించిన వ్యక్తిగాను జోహార్లు అర్పించారు.

శ్రీ కాకాని నిష్కర్షగా, నిజాయితీగా చివరవరకు పనిచేశారు. ఆయన వ్యక్తిగత జీవితం కళంకం లేనిది నిరాడంబరంగా. నిష్కర్షగా తాను నమ్మిన దానిని పట్టుదలగా ప్రచారాన్ని పెంచికలు తిన్నకుండాను, ఈ విషయాలను ఆయన వద్ద నేర్చుకోవలసివుంటుందని శ్రీ శ్రీకృష్ణ అన్నారు.

వీర కాకాని ఉక్కు కాకానిగా, రైతు కాకానిగా అనేక రంగాలలో ఎనిచేసి ప్రజాక్షేమానికి పాటుపడిన వ్యక్తి అని శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు

శ్రీ కాకాని ఆత్మవిశ్వాసం. ఆత్మ నిగ్రహం కలిగిన వ్యక్తిఅని. ఆయన వీరుడుగా ధైర్యశాలిగా అస్తమించారని మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు అన్నారు.

శ్రీ కాకాని అమాయకులలో ముఖ్యుడు. పి. ఉపేంద్ర. డి. మంత్రి శ్రీ చక్రపాణి వెంకటరావు మాట్లాడుతూ ఆయన వద్ద ఎన్నో నేర్చుకున్నామని అన్నారు వ్యవసాయశాఖ మంత్రిగా శ్రీ కాకాని రాష్ట్రంలో శ్వేతవిప్లవం తెచ్చారని అన్నారు. శ్రీకాకాని ఏ మాత్రం స్వార్థంలేకుండా. అదర్శప్రాయంగా ప్రజాసేవచేశారని శ్రీ వసంత నాగేశ్వరరావు అన్నారు.

శ్రీ కాకాని సేవలను నివాళులు అర్పిస్తూ శ్రీయుతులు మండలి వెంకటకృష్ణారావు అక్కినేని భాస్కరరావు కాజ రామనాథం, ఎం. ఆర్. అప్పారావు, భట్టం శ్రీరామమూర్తి, కుడిపూడి ప్రభాకరరావు సైదయ్య, పిడికిల రంగారెడ్డి. కనుమూరి సోమేశ్వరరావు, దిమ్మలపాటి రామారావు, శ్రీమతులు కమ్మిలి మంగాయారమ్మ, నరోజినీఅనందదాయి, విజయలక్ష్మి, శ్రీ వై. వెంకటరావు, శ్రీ ఎ కోటయ్య, శ్రీ ఎ వెంకటరెడ్డి, శ్రీ కె వి. ఎస్. సూర్యనారాయణరాజు, శ్రీ పి.వి. కె. రావు, శ్రీ ఓంకార్ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

రాయలసీమలో అనాటి రాజకీయ నాయకులు అందరికీ శిక్షణ ఇచ్చిన శ్రీ కల్లూరి సుబ్బారావు మనకు భీష్మాచార్యుల వంటి వారని శ్రీ జంగం వెంగళరావు అభివర్ణించారు.

ఏది సంతాప తీర్మానాలపై ఒకే ప్రసంగంలో తమ అభిప్రాయాలు తెలిపిన సభ్యులలో దాదాపు అందరూ శ్రీ కల్లూరి సుబ్బారావు గురించి కొందరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తదితరుల గుణగణాల గురించికూడా పేర్కొన్నారు.

శ్రీ వేములపల్లి శ్రీ కృష్ణ, శ్రీ శ్రీనివాసులురెడ్డి. శ్రీ సుబ్బారావు నృత్యకి జోహార్లు అర్పించగా. శ్రీ అయ్యవురెడ్డి రకలు. సంస్కృతి. సాహిత్యం. రాజకీయ దక్షత ఒకచోట మేళవించిన వ్యక్తిత్వం శ్రీ కల్లూరి అని ఆయన ఇల్లు అంటే అనంతపురం జిల్లా. కుటుంబం అంటే మొత్తం రాయలసీమ అని అభివర్ణించారు.

మాజీ మంత్రి శ్రీ సోమశేఖర్. శ్రీ బి. ఉపప్ప. ఎ వెంకటరెడ్డి. శ్రీ హెచ్. సత్యనారాయణ. శ్రీ గోపాలరాజు. శ్రీ జిన్న ముత్యాలు కూడా కీర్తిశేషులకు నివాళులు అర్పించారు

సభాపతి శ్రీ పిడికిల రంగారెడ్డి. సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో తమ ఏకీభావం తెలుపుతూ. వారికి జోహార్లర్పించిన అనంతరం సభ ఎల్లుండికి వాయిదావేసింది

రాజాజీకి శాసన మండలి జోహార్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19— రాజకీయాలలో నైతిక ప్రవర్తనను మనం శ్రీ రాజాజీ నుంచి అలవరచుకోవాలని నేడు శాసన మండలిలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చెంగల్ రెడ్డి రాజకీయ వేత్తలకు సూచించారు.

సభలో శ్రీ రాజాజీ మృతికి సంతాపం తెలుపుతూ సభా నాయకుడు శ్రీ కృష్ణమూర్తి నాయుడు ప్రవేశపెట్టిన తీర్మానంపై శ్రీ చెంగల్ రెడ్డి ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు. ఆయనను నాయకుడు అన్నవారే. శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి కాగానే నాయకుడు అన్నారు. ఆయనను అన్నవారే శ్రీ పి. వి. నరసింహారావు ముఖ్యమంత్రి కాగానే అయన నా నాయకుడు అన్నారు.

ముఖ్యమంత్రి ఎవరు వుంటే. ఆయన పక్షాలనే వారు అయ్యవారు వున్నారు. ఇలాంటి వారిని శ్రీ రాజాజీ పండితుడే వారు. శాసనసభ్యత్వం కోసం. మంత్రి పదవుల కోసం ఆయన చుట్టూ తిరిగే వారికి. సున్నచుట్టేవారు పదవులకై తగినవ్యక్తిని అయనే పెంకె తీసుకువచ్చే వారు అలాంటి వారిలో కీర్తిశేషులు దాశోదరం పంతులు ఒకరు. పంచేపయ్య వెనుక ఒక్క సభ్యుడు లేడు. కాని ఆయనను మంత్రిగా చేశారు.

ముఖ్యమంత్రి అయిన తరువాత రాజాజీ అభినందన సభలకు అంగీకరించేవారుకాదు, ప్రత్యర్థులలోని మంచిగుణాలను గౌరవించే వారు అని శ్రీ చెంగల్‌రెడ్డి అన్నారు.

రాజకీయాలలో తన అభిప్రాయాలను శ్రీ రాజాజీ నిర్భయంగా స్పష్టంగా చెప్పేవారని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు పేర్కొనగా. శ్రీ రాజాజీ కమ్యూనిస్టులను ఎత్తుకు శత్రువని జనసంఘ సభ్యుడు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి అన్నారు.

శ్రీ కాకానికి జోహార్లు

శ్రీ కాకాని వెంకటరత్నం స్వాతంత్ర్య సమరయోధుడని. ఆత్మాభిమానం కలిగిన వ్యక్తి అని. ప్రత్యేక ఆంధ్రోద్యమంలో ఆయన వహించిన పాత్ర గొప్పదని శ్రీ కృష్ణమూర్తినాయుడు అన్నారు.

సకల రాజలాంఛనాలతో ప్రజలే ఆయనకు అంత్యక్రియలు చేయడం, ప్రజలకు ఆయనపట్లవున్న ప్రేమకు నిదర్శనమని. పీరుడుగా. ప్రజ్ఞాశాలిగా, వీరుడుగా శ్రీకాకాని ఉనిపోయారని ఆయన అన్నారు.

జనసంఘ నాయకుడు శ్రీ జాఫూడి యజనారాయణ ప్రసంగిస్తూ కాకాని ఏ ఆశయం కోసం మృతి చెందారో, ఆ ఆశయ సాధనకు (కృష్ణమూర్తినాయుడు వైపు చూపుతూ) మీరందరూ పదవులు వదిలిపెట్టి రావాలని అన్నారు.

కాకానికి జోహార్లర్పిస్తూ శ్రీ పాలడుగు వెంకటరావు. శ్రీ కలవాల సూర్యప్రకాశరావు, కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి కృష్ణారావు ప్రభృతులు ప్రసంగించారు

ప్రసంగాల మధ్యలో సభాధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి రెండు మూడుసార్లు జోక్యం కలుగజేసుకొని అప్పటి రాజకీయాల జోలికి పోకుండా శ్రీ కాకాని స్మృతి పట్ల సంతాపపూర్వకంగా ప్రసంగించవలసిందిగా శ్రీ వై. వి కృష్ణారావుకు సలహా ఇచ్చారు.

సభలో ప్రవేశపెట్టిన ఆరు సంతాప తీర్మానాలపై ఈకింది వారు ప్రసంగించారు. శ్రీయుతులు నివర్తి వెంకటనుబ్బయ్య. కె రోశయ్య. చెంగల్ రెడ్డి. ఎం. ఆర్. భ్యామారావు; పంట కృష్ణమూర్తి జియ్యర్ దాస్. షేక్ అదమ్‌సాహెబ్, ఎ రహమాన్ ఖాన్. శ్రీమతి కొండా పార్వతీదేవి. తోలేటి జనకరత్నమ్మ. రాజమణిదేవి. కమల కుమారి (కాంగ్రెస్). ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు డి సూర్యప్రకాశరెడ్డి. సింగరాజు రామకృష్ణయ్య. వి పి. రామారావు జి రామబ్రహ్మాం. గుంటూరు బాపనయ్య. వై. వి రంగారెడ్డి. సి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు ప్రసంగించారు.

సంతాప తీర్మానాలు ఆమోదించిన తర్వాత సభ సోమవారం ఉదయం వరకు వాయిదా వేసినటు సభాధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి ప్రకటించారు.

జంటనగరాలలో రెండువేల ఇళ్ళు

జీవిత భీమా సంస్థ యోచన

హైదరాబాద్, జనవరి 19— జంటనగరాలలో మధ్య తరగతి ఆదాయం పొందే వారికి రెండు వేల ఇళ్ళు నిర్మించాలని జీవిత భీమా సంస్థ యోచిస్తున్నది

ఈ గృహ నిర్మాణ ఎదకంపై ప్రజల అభిప్రాయాలను గ్రహించడానికి సాంఘిక. ఆర్థిక సర్వే జరపవలసిందిగా జీవిత భీమా సంస్థ ఇంజనీరింగ్ పరిశోధనాభివృద్ధి సంస్థను కోరింది అద్దెకోసం గృహ పద్ధతిపై ఈ గృహాలను నిర్మించాలని కూడా కార్పొరేషన్ యోచిస్తున్నది

ఈ సందర్భంగా కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వంనుంచి ఇప్పటికే 18 హెక్టార్ల భూమిని సేకరించిందని పరిశోధనాభివృద్ధి సంస్థ డైరెక్టరు శ్రీ టి ఏ రావు పత్రికల వారికి తెలియజేశారు.

సంతానానికి ఉద్యోగాల కోసం తండ్రి నిరాహారదీక్ష

కర్నూలు, జనవరి 18— తన ఇద్దరు కుమారులకు, కుమార్తెకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతూ ఒక తండ్రి నిన్నటినుంచి ఇక్కడి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షప్రారంభించాడు.

పైమ్పలో పట్టభద్రులైన తన సంతానానికి ఉద్యోగాలకోసం ఎన్నో విధాల ప్రయత్నించి విసలడి పైనానని శ్రీ పి. కొనయ్య. ఆన తండ్రి ఒక కరపత్రంలో పేర్కొన్నారు

తదితర కార్యవసర వస్తువుల మాదిరిగానే ఉద్యోగాలనుకూడా బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.

'ఆంధ్రజనత' మూసివేతకు పి. సి. సి. నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 19— రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ నిన్న జరిపిన ప్రప్రథమ సమావేశంలో కమిటీ అధికార దిన పత్రిక "ఆంధ్ర జనత" ను మూసివేయాలని నిర్ణయించింది

అయితే, ప్రస్తుతం సస్పెన్షన్‌లో వున్న ఈ పత్రిక గురించి తగు చర్యతీసుకునే అధికారాన్ని కమిటీ అధ్యక్షునికి యిచ్చినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ద్రవిడకజగం నాయకుడు శ్రీ ఇ.వి. రామస్వామి మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించిన తర్వాత జనవరి 18వ తేదీన తమిళనాడు అసెంబ్లీ వాయిదావేసినట్టు మద్రాసు వార్త.

మున్సిపాలిటీలకు 50 శాతం టీచింగ్ గ్రాంట్ల విడుదల

మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19—మున్సిపాలిటీలకు బకాయి పడివున్న టీచింగ్ గ్రాంట్లలో 50 శాతం డబ్బు విడుదల చేస్తున్నట్లు మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు తెలియజేసినట్టు మున్సిపల్ టీచర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తి నేడు ప్రకటించారు.

అందుకు ఆయన మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడిని అభినందించారు. ఉపాధ్యాయులకు కొంత ఉపశమనం కలిగినా, ప్రత్యేక కాంట్రాక్టు గ్రాంట్లు మంజూరు చేసే తప్పు మిగతా ఉపాధ్యాయులకు లాభదాయకం కాదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19— మున్సిపాలిటీలకు నూటికి నూరుశాతంలు టీచింగ్ గ్రాంట్లు మంజూరు చేయాలి లేదా మున్సిపల్ పరిశోధకులను ప్రభుత్వం స్వాధీనపరచుకొనాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్ల సంఘం నేడు ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించింది.

సంఘ ప్రతినిధులు శాసనసభా భవనాల ఆవరణలో ముఖ్యమంత్రిని కలుసుకొని ఒకవిజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు.

వారు విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావుకు, మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడుకు కూడా వినతిపత్రాల ప్రతులను అందచేశారు

సంఘ ప్రతినిధులకు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణమూర్తి నాయకత్వం వహించారు.

మున్సిపాలిటీల అధీనంలో వున్న వారిగాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మూడు నుంచి కొమ్మిది నెలలుగా వేతనాలు అందలేదని ప్రతినిధివర్గ సభ్యులు ముఖ్యమంత్రికి మంత్రులకు తెలియజేశారు.

ఉపాధ్యాయ కుటుంబాలు కొన్ని తిండిలేక, చేతులలో డబ్బులేక బకాయిలు కావలసి వచ్చిందని తెలియజేశారు. వేతనాలు అందేవిధంగా తగినన్ని నిధులు విడుదల చేయాలని వారు కోరారు

తమను ఆదుకునేందుకు ముందుకు రావాలని అభ్యర్థిస్తూ శాసనసభ్యులకు కూడా మరొక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

పెట్రోల్ అన్వేషణలో రష్యా తోడ్పాటు

ఢిల్లీలో ఒప్పందం పై సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 19— ఉభయ దేశాల మధ్య మొన్న ఇక్కడి జరిగిన ఒప్పందం ప్రకారం ఇండియాలో పెట్రోలియం పరిశోధనకు సోవియట్ యూనియన్ సహాయం చేస్తుంది

ఈ ఒప్పందం కింద భారత దేశంలో పెట్రోలు, గ్యాస్ నిక్షేపాలు ఎ మేరకు వున్నాయో అంచనాచేయడానికి పరిశోధన ప్లాంటులు తయారు చేయడానికి ఉభయ దేశాలు సంయుక్తంగా కృషిచేస్తాయి.

ఇందుకుగాను అయిదుగురితో కూడిన నిపుణుల బృందాన్ని భారత దేశంలో రెండు సంవత్సరాలపాటు వుంచడానికి ఈ నెలలో పంపించడానికి సోవియట్ యూనియన్ అంగీకరించింది. కొద్దికాలం పనిచేయడానికి మరి అయిదుగురు ప్రముఖ నిపుణులను కూడా సోవియట్ యూనియన్ పంపిస్తుంది

బీడీ కార్మికులచే సమ్మె నోటీసు

హైదరాబాద్, జనవరి 19— కరీంనగర్ జిల్లాలో ఎ ఐ టి యు సి కి అనుబంధంగా వున్న మూడు బీడీ కార్మిక సంఘాలు, మెదక్ జిల్లాలోని మూడు కార్మిక సంఘాలు కార్మికులకు ఎక్కువ వేతనాలు సాధించే లక్ష్యంతో బీడీ ఫ్యాక్టరీల యాజమాన్యంతో బేరసారాలాడేందుకు ఏకమయ్యాయి

33 శాతం వేతనాలు పెంచాలని, 8.33 శాతం బోనసు యివ్వాలన్న పి పిరికోర్కెలు.

బీడీ ఫ్యాక్టరీల యాజమాన్యాలు తమ కోర్కెలను జనవరి 28 లోగా అమోదించనట్లయితే, తదుపరి సమ్మె చేయగలమని వారు సంయుక్తంగా నోటీసు యిచ్చారు.

మొరాదాబాద్, జనవరి 18— దాదాపు వందమంది విద్యార్థులు పిస్తోళ్ళు, బాంబులు ధరించి ఇక్కడి రైల్వే స్టేషన్‌పై దాడి చేసి, స్టేషన్ భవనానికి నిప్పుపెట్టారు.

వచ్చే ఏడాది ప్రణాళికలో ప్రాధాన్యతల నిర్ణయం

పెట్రోల్ సంక్షోభం, ద్రవ్యోల్బణ స్థితి సమస్యల గురించి ఆర్థిక శాఖ పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 19— రాబోవు సంవత్సరానికి ఆర్థిక విధానం సమీకృత ప్రాధాన్యతలను నిర్ణయించడానికి ఆర్థిక కార్యదర్శి ప్రణాళికా వేత్తలు, బడ్జెట్ తయారు చేసే నిపుణులు, అంతర్జాతీయ పెట్రోల్ సంక్షోభం, కొనసాగుతున్న ద్రవ్యోల్బణ స్థితి కొరతలు పట్ల ఏర్పడిన సమస్యలను పరిశీలిస్తున్నారు

ఆర్థిక విధానాన్ని గురించి, ప్రాధాన్యతల గురించి ఫిబ్రవరి 28వ తేదీన పార్లమెంటుకు బడ్జెట్టు సమర్పించే సమయంలో ఆర్థిక మంత్రి తమ ప్రసంగంలో చెప్పుతారు

అయిదవ ప్రణాళిక మొదట సంవత్సరమైన 1974-75 లో వార్షిక ప్రణాళిక తగు పెట్టుబడితో ప్రారంభిస్తారని ఇప్పటి నూదనల ప్రకారం తెలుస్తున్నది.

పూర్తికావడానికి సిద్ధంగావున్న పథకాలను శీఘ్రగతిని పూర్తిచేయడానికి ఈ ప్రణాళికలో ప్రాధాన్యమిస్తారు. ప్రధాన రంగం పరిశ్రమలలో ఉత్పత్తిని హెచ్చించడానికి కూడా ప్రాధాన్యమిస్తారు.

1973 లో ప్రమాదకర ఆర్థిక సంక్షోభం తదనంతర దేశం ఆర్థిక ఎదుగుదల 1974 లో ఎలా వుంటుందో అంచనాకు అందడంలేదు. ఆర్థిక వ్యవస్థకు ప్రధాన అవసరాలు. ఆహారం. ఇంధనం 1973-74 లో ఆహారం కొరత అవిమగ్రమైన ధాన్యసేకరణ విద్యుత్తు కొరత పారిశ్రామికోత్పత్తులలో తగ్గుదల. ఆర్థిక ఎదుగుదలకు అవాంతరాలుగా వున్నాయి

ఈ ఏడాది మొదటి అర్ధభాగంలో ఎగుమతులు 17 శాతం పెరిగినవి. కాని పెట్రోల్ ధరల పెరుగుదల ఫలితంగా దిగుమతుల బిల్లు బాగా పెరిగిపోయింది. అందువల్ల వాణిజ్యం లోటుఏర్పడింది. విదేశీ మారక ద్రవ్యం నిల్వలు తగ్గడంవల్ల ఇండియా, అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి సహాయం కోరవచ్చునని తెలుస్తున్నది.

మొదటి రెండు సంవత్సరాలలో లోటు బడ్జెటు వుండిరాదని ప్లానింగ్ కమిషన్. ఆర్థిక శాఖ అంగీకరించినవి ప్రణాళికా అవసరాలు ప్రణాళికేతర వ్యయంనిమిత్తం అదనపు వనరుల సేకరణ అవసరమవుతుందని భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

క్రూడ్ ఆయిల్ దిగుమతికి 500 కోట్లకు పైగా ఖర్చు

బొంబాయి, జనవరి 18— ఈ ఏడాది క్రూడ్ ఆయిల్ దిగుమతికి 500 నుంచి 600 కోట్ల రూపాయల వరకు విదేశ మారక ద్రవ్యం ఖర్చు చేయవలసి వుంటుందని కేంద్ర పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రి శ్రీ డి కె బరువా నేడిక్కడి చెప్పారు

పెట్రోలియం ఉద్యోగుల సంఘం సమావేశంలో శ్రీ బరువా ప్రసంగిస్తూ 1972-73లో ఇంతకు రెండువందల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుచేసినట్లు పేర్కొన్నారు క్రూడ్ ఆయిల్ దిగుమతికి వచ్చే ఏడాది 1200 నుంచి 1300కోట్ల వరకుఖర్చు కావచ్చునని ఆయన చెప్పారు

షెడ్యూల్ తెగల జాబితాలో మరికొన్ని కులాల చేర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19— రాష్ట్ర ప్రభుత్వం పిఠాపురులపై కేంద్రప్రభుత్వం ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని ఈ కింది కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చడానికి అంగీకరించినట్టు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు

అన్నెకుల క్షత్రియ కొన్న కొయబెస్త, చెప్పివాడి చిప్పిల్లవడి, గంగావుత్తు గూలగొండ, ఊరలి, వార్కిడి, బెస్త, వాడబలిజ

ఐలాపా, లంబాడీ, లదాని సుగాలి, వంజారి, తొటి (ఆదిలాబాద్ జిల్లాలో) ఎరుకుల కొండ

లైబ్రరి సైన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు

హైదరాబాద్, జనవరి 19— గ్రంథాలయ సైన్సులో సర్టిఫికెట్ కోర్సును తప్పనిసరిగా పూర్తిచేయాలని గ్రంథాలయ శాఖ కేంద్ర సంస్థ నిర్ణయించింది

నాలుగు నెలలపాటు జరిగే ఈ తరగతులు నీకిందివారు రిజిస్ట్రేషన్ ఫీజు లోని ప్రభుత్వ కాలేజీలలో పాఠశాలలో జనవరి 28 నుంచి రోజూ సాయంత్రం ఆరు గంటలనుంచి ఎనిమిది గంటలవరకు నిర్వహించబడతాయి

ప్రవేశ గడువు జనవరి 25

రైల్వే ఉద్యోగుల జాతీయ సదస్సు

న్యూఢిల్లీ, జనవరి 18 — తమ కోర్కెలకు మద్దతుగా సరవధికసమ్మె ప్రారంభించే లేదిరి నిర్ణయించేందుకు ఒక జాయింట్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసేందుకు మద్రాసులో వచ్చేనెల జాతీయ సదస్సు నిర్వహించాలని అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య తలపెట్టింది

ఉప ముఖ్యమంత్రికి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 19—న్యాయమైన తమ కోర్కెల పరిష్కారం పీఠయిలో జాప్యం తర్వించుకోనవలసిందని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగుల కార్యాచరణ సంఘం ఉపముఖ్యమంత్రి శ్రీ చి పి సుబ్బారెడికి ఒక మెమొరాండం అందజేసింది

కేంద్రం డి. ఎ లో సమానంగా రకువు భత్యం, వర్షీసులు క్రమబద్ధం చేయడం. పీఎయారిటీ ప్రాతిపదికగా ప్రమోషన్లు మెదలైనవి ఈ కోర్కెలలో వున్నాయి.

శాసనసభాధ్యక్షవర్గం

హైదరాబాద్, జనవరి 19— శాసనసభాపతి శ్రీ పిడికిల రంగారెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో ఈ క్రింది సభ్యులుగురిని సభ్యత్వ వర్గానికి నియమించినట్టు ప్రకటించారు.

సభా అధ్యక్షవర్గ సభ్యులు శ్రీయుతులు కాజ రామనాథం, బి ఎల్లారెడ్డి, ఎం. ఎల్లప్ప. శ్రీమతి డి. ఇందిర.

పెట్రోల్ పరిశ్రమపై ప్రభుత్వాధీనం

రావాలని కేంద్ర మంత్రి శ్రీ బారువా ఉద్ఘాటన

బొంబాయి, జనవరి 19— దేశంలోని మొత్తం పెట్రోల్ పరిశ్రమ ప్రభుత్వాధీనంలోనికి రావాలని కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ డి కె. బరువా నిన్న ఇక్కడి అన్నారు.

పెట్రోలియం ఉద్యోగుల సంఘం సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ. ఓడే పెట్రోల్ కంపెనీలను ప్రభుత్వాధీనం చేసుకునే కార్యక్రమం ప్రారంభమయిందన్నారు

పెట్రోల్ పరిశ్రమలో సాధారణ ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో వుంచుకుని. ఉన్నతాధికార్ల వేతనాలను పునఃపరిశీలించాలని ఆయన హామీ ఇచ్చారు.

జనవరి, జూలై మిల్లులలో సమ్మెవల్ల ఎగుమతులకు నష్టం

శ్రీ చట్టోపాధ్యాయ ఆందోళన

న్యూఢిల్లీ, జనవరి 19— జనవరి తొలిమిల్లులలో సమ్మె కొనసాగించడంవల్ల ఎగుమతులకు నష్టం కలగవచ్చునని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ డి పి

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

కమలా నెహ్రూ కమనీయ గాథ

జ్ఞానముద్రే ప్రచురణ సంస్థ స్థాపించిన మాక్మిలన్స్ సంస్థ స్థాపనదేమో మొదట గ్రంథ విక్రయాలే మరొక్క ఇతర ప్రసిద్ధ గ్రంథ ప్రచురణ సంస్థల స్థాపనలు కూడా మొదట గ్రంథ విక్రయాలే

గ్రంథ విక్రేతలుగా పరిచిన్న అనుభవం వల్ల ఏ ఎన్నికలను ప్రచురిస్తే అమ్ముడుపోతాయో ఏవి పోవో బాగా తెలిసేది

అయితే వాణిజ్యారీత్యా విజయం పొందడం ఎంత అవసరమైనా గొప్ప ప్రచురణ సంస్థ కావడానికి అది చాలదు. ఇలాంటి ఆ గ్రంథాల ప్రమాణాన్నిబట్టే ఆ సంస్థకు విలువ పెరుగుతుంది

పుస్తక విక్రయసంస్థగా వ్యాపారం ప్రారంభించిన వికాస్ పబ్లిషింగ్ హౌస్—ఇప్పటికీ వారికి గ్రంథవిక్రయశాఖ వున్నదిగా అయిదు సంవత్సరాలలోనే ఉత్తమ గ్రంథ ప్రచురణ సంస్థగా పేరు తెచ్చుకున్నది ఈ సంస్థ స్థాపకులు యువదంపతులు శ్రీమతి ఎం చోలా శ్రీమతి కారదా చోలా శ్రీ చోలాకు వ్యాపార దక్షత వుండగా శ్రీమతి చోలాకు సాహిత్యాభిరుచి వుంది వీరికి సమర్థుడైన ఎడిటోరియల్ డైరెక్టర్ శ్రీ నరేంద్రకుమార్ తోడ్పాటు వున్నది అందువల్ల వికాస్ సంస్థ ఉత్తమ ప్రమాణానికి మారు పేరు కావడంలో ఆశ్చర్యం లేదు ఒకవైపక్క చక్కటకూ వుత్తకాలను వెలువరిస్తూ మరొక వంక వాటి ఉత్తమ ప్రమాణాలను నిర్వహించడం కష్టమైనదని కాని, వికాస్ సంస్థ ఆ పని చేయగలుగుతున్నది.

ఈ వికాస్ సంస్థ దాని ప్రచురణలు "అంధజ్యోతి" పాఠకులకు కొత్తవికావు ఇటీవలి కాలంలో దాని ప్రచురణలను వరుసగా సమీక్షించడం జరిగినదంటే అందుకు కారణం ఆంధ్రలో ఏర్పడిన రాజకీయ సంక్షోభం ఆ వెనువెంటనే వచ్చిన న్యూస్ ప్రింట్ కొరత ఇందువల్ల మా వద్ద వికాస్ ప్రచురణలు చాలా వుండిపోయాయి మరింతగా ఆలస్యం జరగకుండా ఈ గ్రంథాలన్నింటిని ఒకేసారి సమీక్షిస్తున్నామా ఇందువల్ల వికాస్ సంస్థ గ్రంథాల నైపుణ్యాన్ని గురించి విస్తృతిని గురించి తెలుసుకొనడానికి కూడా మా పాఠకులకు అవకాశం కలుగుతుంది

వీటిలో రెండు జీవిత చరిత్రలున్నాయి అవి రెండూ భాగున్నాయి మొదటిది — "కమలా నెహ్రూ యాన్ ఇంటిమేట్ బయోగ్రఫీ" దీన్ని వ్రాసింది ప్రేమిల్లా కల్హాన్ ఒక ప్రధానికి భార్య మరొక ప్రధానికి తల్లికావడమేకాక కమలా నెహ్రూ గొప్ప మహా కారీకరంగా ఆమె అనారోగ్యంవల్ల దుర్భరురాలైనా ఆమెది వజ్రసంకల్పం ఆమె పడినకష్టం లేదు చేయని త్యాగం లేదు అనేక సంవత్సరాల తరబడి ఆమె భర్తతోపాటు నివసించలేక పోయింది అయితే ఒకసారి కాస్త రోగగ్రస్తురాలుగా వున్నప్పుడు తన భర్త తెయిలు అధికారుల పరతులకు లోబడి తామీసుపై తనను చూడడానికి వచ్చాడని తెలిసి ఇది విశేషమే? అలా చేయకండి" అని ఆయనతో అన్నది తన ఆరోగ్యం బాగా లేకపోయింది ఆమె జైలును వెళ్ళింది

ఆడంబిడ్డతో కలతలు

కమలా నెహ్రూ ఎన్నో దాడులు పడింది వీటిలో ఆమె ఆడబిడ్డ విజయలక్ష్మి పండిట్‌కు ఆమెకు వచ్చిన విభేదాలు కూడా వున్నాయి దీన్ని గురించి ఆమె చిన్న ఆడబిడ్డ శ్రీమతి కృష్ణ హఠీసింగ్ ఇలా వ్రాసింది

"నన్ను వదిన తన కుమార్తెవలె చూచుకున్నది కాని నాన్ (విజయలక్ష్మి) కమల సమ వయస్కులు అందువల్ల వారిద్దరు వదిన ఆదేశాలవలెనే ప్రవర్తించారు

బహుశా ఇందువల్ల భార్యాభర్తలకు సుఖం అపోహలు ఏర్పడి వుండవచ్చు ఒకసారి జవహర్‌లాల్ నెహ్రూకు కమల ఇలా వ్రాసింది:

"ఇక్కడ జరుగుతున్న విషయాలు మీకు బాగా అర్థం కావాలంటే రెండు వైపుల వాదాలు తెలుసుకోవాలి ఇప్పుడు మీకు తెలిసింది రంజిత్ (విజయలక్ష్మి పండిట్) స్వరూప్ (విజయలక్ష్మి) వాదం మాత్రమే

ఏమైనా కమలా నెహ్రూ జీవితం ఉదాత్తమైనది ఆమె గురించి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇలా వ్రాశారు:

ఆ కుటుంబంలో ఆమె చాలా ఉదాత్తమైన మహిళ ఆమె లేకపోతే ఆ కుటుంబం దారితీసేది 'ఆ మహా మహిళ జీవితాన్ని ఎమిల్లి కర్టాన్ మనకు చక్కగా, కళ్ళకు కట్టినట్టు చిత్రించారు.

రెండవ జీవిత చరిత్ర "పోర్ట్రెయిట్ ఆఫ్ ఎ డైరెక్టర్: సర్వజిత్‌రాయ్" దీన్ని కూడా ఒక వనితయే వ్రాశారు. ఆమె పేరు మెరీ సెటన్ చలన చిత్రాలను గురించి అమె ఎంతో అధ్యయనంచేశారు. ఆమె ఇంతకు పూర్వం వ్రాసిన జీవిత చరిత్రలు కూడా ఒకటి బెనెగల్‌ను గురించి. రెండవది వాల్‌రాస్ గురించి. వీరిలో మొదటి వారు ఎన్. రష్యన్ స్టేజి డైరెక్టర్ కాగా, రెండవ వారు ప్రఖ్యాత సీగ్రో గాయకుడు, నటుడు

కళాకారుడు, సంగీత కళావేత్తగా, రచయితగా అన్నింటికిమించి కవి హృదయుడుగా సర్వజిత్‌రాయ్ ప్రపంచంలోని అగ్రశ్రేణి డైరెక్టర్‌లలో ఒకరు.

భారతదేశంలో ఉత్తమోత్తమ దర్శకుడైన అయనకు అయ్ ఎలిపకు పేటాన్ న్యాయం చేసింది రాయ్ కుటుంబంతో వదిహేను సంవత్సరాలనుంచి వున్న పరిచయంవల్ల రాయ్‌ని గురించి ఆ కుటుంబాన్ని గురించి ఇదివరకు మనకు తెలియని ఎన్నో విషయాలను ఆమె మనకు ఈ గ్రంథంలో తెలియజేసింది

వీటికి విభిన్నమైన గ్రంథం "ప్రేమ్ భాటియా వ్రాసిన "అల్‌మై ఎస్టర్‌డేస్" ఈ గ్రంథంలో ఎన్నో న్యాయాలు - కుతూహలకరమైన సంఘటనల వర్ణన-వున్నాయి.

పత్రికా రచయితగా, సైనికాధికారిగా, అలీడియా సర్వీసులో ఉద్యోగిగా. దౌత్యోద్యోగిగా ఆయన జీవితంలో ఎన్నో రంగాలను తవిమూశాడు. ఢిల్లీ వందర్భంలో ఆయన దేశ విదేశాలలో ఎందరో మంచి వారిని చెడ్డవారిని, ప్రఖ్యాతులను, అనామకులను కలుసుకున్నారు. వీరందరు ఎదో ఒకరూపంలో అస్థికత్వగిలించేవారే. వారికి సంబంధించిన అనేక కుతూహలకరమైన కథలను ఆయన దీనిలో వివరించారు కుతూహలకరమైన సంఘటనలను వర్ణించడంలో ఆయన సిద్ధహస్తుడు. భారతీయులు అరుదుగా రాని ఇలాంటి గ్రంథాన్ని వ్రాయలేరు. దీన్ని చదువుతుంటే మనకు మానవ స్వభావంలోని బలహీనతలకు నవ్వుకుంటాము. ఈ బలహీనతలకు మనం కూడా అతీతులు కాదు.

ఈ గ్రంథంలోని కథలను, సంఘటనలను ఇక్కడ ఉల్లేఖించడం దాని పాఠకులకు పూర్తి ఆనందాన్ని కలిగించకుండా చేయడమే అగలదు. ఈ గ్రంథంలో నెహ్రూ వాకేల్, పంత్, టాండన్, సంపూర్ణానంద్ జాకాన్‌సింగ్, ఇందిర, కృష్ణమేనన్ అజాద్, కిద్వాయ్, కృపలానీ మొదలైన వారికి సంబంధించిన సంఘటనలు వున్నాయి మనం విస్తుపోతూ వున్నప్పుడు దీన్ని చదివితే ఉల్లాసం కలుగుతుంది.

మన మహారాజులలో చాలామంది ఇప్పటివారైనా అప్పటివారైనా విలాస ప్రియులు వివరీతంగా ఖర్చుపెట్టేవారు. బరోడా మహారాజా ప్రతాప్‌సింగ్ అమెరికాలో ఆడ వారాలలో 40 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాడు: ఇండోర్ మహారాజా తుకోజీరావుకు మూడు మంది ఉంపుడుకత్తెలుండెవారు. వీరిలో తన అధీనంలోని ఉళ్ళిపోయిన ముంతాజ్ బేగం అనే ఆమెను తిరిగి తీసుకువెళ్ళే సందర్భంలో లయన ఒక హత్యనే చేయించవలసివచ్చింది తత్ఫలితంగా నింహాసన పరిత్యాగమైనా చేయవలసివచ్చింది; గ్వాలియర్ మహారాజా మాధవరావు బ్రహ్మాండమైన విందులు చేసేవాడు. విందులో వెండితో చేసిన ఎలక్ట్రిక్ రైలుండి అయా అతిథులకు కావలసిన పదార్థాలను వారివద్ద ఆగి వడ్డిస్తూ పోవేది. తమ్ముళ్ళు మహారాజా జగజీత్ సింగ్ సెన్ జాన్. ఫ్రాన్స్‌నుంచి యువతులను తీసుకువచ్చి తన రాజ ప్రాసాదంలో వుంచేవాడు హాటియాలా మహారాజా భూపేందర్ సింగ్ వద్ద 350 మంది యువతులు అంతఃపురంలో వుండేవారు.

పాత హైదరాబాద్ నవాబ్ ఉస్మాన్ అలీఖాన్ లోని. ఆయన అతి చౌకయిన స్థానిక సిగరెట్లనే కాల్చేవాడు. దేనికీ పిలిచిన తన అతిథులకు ఆయన వట్టి చౌకదారు బిస్కట్లనే యిచ్చేవాడు. ఈ సంస్థానాధీశులలో మంచివారు కూడా వుండేవారు. కాని, వీరిలో హెచ్చు మంది చెడ్డవారే.

జాన్‌లార్డ్ తన "ది మహారాజాస్" అన్న గ్రంథంలో వారికి సంబంధించిన ఎన్నో అసక్తికరమైన, కుతూహలకరమైన, ఆశ్చర్యకరమైన సంఘటనలను వివరించాడు అయితే, లార్డ్ మౌంట్‌బాటెన్ "మార్పుల బృంద"మని వర్ణించిన ఈ మాజీ సంస్థానాధీశులు క్రమంగా అంతర్ధానులు కావడం జిల్లా జాన్ లార్డ్ వ్యక్తంచేసిన విచారంలో మనం పాలుపంచుకుందాము.

ఇక మరొక పుస్తకంలో మనకు కనిపించేది ఒక యోగి. పెక్కు నేరస్థులు. "దంబల్: ది వారి ఆఫ్ ఇల్లర్" అన్న గ్రంథంలో వీరిని ఆయన మనకు పరిచయం చేస్తాడు. ఆ లోయ ఆయనకు సుపరిచితమైనది. అక్కడి ప్రజలు అయనకు బాగా తెలిసినవారు. అక్కడి బందిపోటు దొంగలు కూడా ఆయనకు తెలిసినవారే. వినోబాభావే. ఆయన సహచరుడు జయప్రకాశ్ నారాయణ్ ఆయనకు తెలుసు. అందువల్ల ఆయన వెళ్లి డించేది సాధికారమైన సమాచారం.

బందిపోటుతనం ఎక్కడైనా జరగవచ్చు. కూకానింగ్, సుబేదార్ సింగ్, సుల్తాన్ సింగ్, దాబు లోహారి, కల్లా, పుత్లీ, ఒహదురా, బారేలాల్, శంకర్ గుజార్, లాల్‌సింగ్, అమృతలాల్, అజన్ వంటి బందిపోటు దొంగలు ఎక్కడైనా దాడిచేసి, బూటీలు చేసి, గృహ దహనాలు జరిపి, మనుషులను ఎత్తుకుపోయి, చంపివేయవచ్చు కాని,అలాంటి భయంకరులైన బందిపోటు దొంగలు లొంగిపోవడమనేది ఇండియాలోనే జరుగుతున్నది.

ఈ వ్యవహారంతో తనకు సన్నిహిత సంబంధం వున్నందువల్ల శ్రీఠాకూరి దాన్ని గురించి ప్రతిభావంతంగా వివరించారు.

మరొక పుస్తకం ఎస్. ఎం. కురేషి రచించిన "స్ట్రగుల్ ఫర్ రాష్ట్రపతిభవన్". రాష్ట్రపతి పదవికోసం శ్రీ గిరి, శ్రీ నీలం సంజీవరెడ్డిల మధ్య జరిగిన పోరాటం తీవ్రమైనదే. అయితే, ఇది అంతకుపూర్వం ఎప్పుడో కనిపించేది. కనిపించుచుండా ప్రారంభమయినది ఎందువల్లనంటే, రాష్ట్రపతిగా రాజేంద్ర ప్రసాద్ ఎన్నిక అందరు అనుకునేటంత ప్రశాంతంగా జరిగిపోలేదు.

ఎన్నో సంవత్సరాలపాటు పరిశోధన జరిపిన తరువాత ఈ విషయంపై మనకు తెలియని పెక్కు విషయాలను శ్రీ కురేషి తెలుపుతున్నారు. ఆయన వ్యాఖ్యలు కొన్నింటితో మనం ఏకీభవించకపోయినా, మన రాజకీయ, రాజ్యాంగ సమస్యలపట్ల అనేకగలవారెవ్వరు వదలడానికి వీలులేని పుస్తకమిది.

"డిస్టెంట్ నెయిబర్స్" అన్న పేరుతో కుల్‌దీప్‌నాయర్ ఒక గ్రంథం వ్రాశారు. ఆ దూరపు పొరుగువారెవరో కాదు, మన ప్రక్కనేవున్న పాకిస్తానీలే. అయితే వారికి మనకు మధ్య పెద్ద అగాధం ఏర్పడినందువల్ల, పాకిస్తానీలు మనకు చాలా దూరంలోవారలా వున్నట్టు అనిపిస్తున్నది.

పాకిస్తాన్ ఆవిర్భవించిన నాటినుంచి అది ఇటీవల విచ్ఛిత్తి అయ్యేవరకు గల కథను ఆయన అసక్తిదాయకంగా చిత్రీకరించారు. తాము ఎక్కువగా వ్రాయకుండా, అయూబ్ - భుట్టోలు అన్న మాటలను ఉల్లేఖిస్తూ ఒక కొత్త ఫక్కీలో ఆయన ఈ గ్రంథం వ్రాశారు.

బాగా వున్నప్పుడు కూడా ఇండో - పాక్ సంబంధాలు అంతంతమాత్రంగానే వుంటూ వచ్చాయి. అందువల్ల, మనం ఇక్కడి నుంచి ఎమ్. ఎస్. గిల్ సృష్టించిన "హిమాలయన్ వండర్ ల్యాండ్"లోకి వెడదాము.

హిమాలయాల సౌందర్యం, వైభవాన్నుకులను గురించి వివరించడానికి ఆయనకు మించినవారు లేరు. ఆ ప్రాంతంలో ఇండో-టిబెటన్ సరిహద్దులోని లాహౌల్ - స్పితి లోయ ఆయనకు సుపరిచితం. ఈలోయ లోకి ఆయన మనలను తీసుకువెళతారు.

దానిలోకి ప్రవేశించిన తర్వాత మనలను ఆ ప్రదేశం ఎక్కువగా ఆకర్షిస్తుందో లేక ఆ ప్రజలు హెచ్చుగా ఆకర్షిస్తున్నారో తెలియక తికమకపడతాము.

ఆ ప్రజలు చాలా విధేయులు. వారి జీవితం చాలా కష్టమైనది. అయినా, వారు ఉల్లాసంగానే జీవిస్తారు. వారికి లామాలు, బౌద్ధవిహారాలు వున్నాయి. బౌద్ధారామాలు వున్నాయి. పరలోకంలో చేయతలు వున్నాయి. వారి ఆటపాటలు. ఆచారాలు. సంప్రదాయాలు, పండుగలు పబ్బాలు — ఒక్కమాటలో వారి జీవితాన్ని ఈ పుస్తకంలో ఆయన కళ్ళకు కట్టినట్టు చూపించారు. వాటిని చదువుతుంటే, "విజయే! ఇక్కడ దేవతలే నివసిస్తారు: ఇది మనుష్యులు నివసించే చోటు వాదు" అన్న కిప్లింగ్ మాటలు జ్ఞాపకానికి వస్తాయి.

దీనితో మనం ఎంతో దర్శనగా ఆలోచించి వికాస్‌వారు ఏర్పాటుచేసిన పర్యటనను ముగించుకొని వస్తాము, ఎంతో ఆహ్లాదకరమైన పర్యటన ఇది!

కమలా నెహ్రూ — రచన: ప్రేమిల్లా కల్హాన్. వెల: 24 రూపాయలు.

పోర్ట్రెయిట్ ఆఫ్ ఏ డైరెక్టర్: రచన: మేరీ సెటాన్. వెల: 25 రూపాయలు.

అల్‌మై ఎస్టర్‌డేస్: రచన: ప్రేమ్ భాటియా. వెల: రు. 17-50.

ది మహారాజాస్: రచన: జాన్‌లార్డ్. వెల: 45 రూపాయలు.

దంబల్: ది వారీ ఆఫ్ ఇల్లర్. రచన: తరుణ్‌కుమార్ భాదురి. వెల: 24 రూపాయలు.

స్ట్రగుల్ ఫర్ రాష్ట్రపతి భవన్: రచన: ఎస్. ఎ. కురేషి. వెల: 35 రూపాయలు.

డిస్టెంట్ నైబర్స్: రచన: కుల్‌దీప్ నాయర్. వెల: 20 రూపాయలు.

హిమాలయన్ వండర్‌ల్యాండ్: రచన: ఎమ్. ఎస్. గిల్. వెల: 25 రూపాయలు.

(ఈ ఎనిమిదిపుస్తకాల ప్రచురణ కర్తలు: వికాస్ పబ్లిషింగ్ హౌస్, ప్రయివేటు లిమిటెడ్, 5, దర్యాగంజ్, అన్సారీ రోడ్డు, ఢిల్లీ-6.

తిరుచిరపల్లి జిల్లాలోని నార్తామలైలో దేవాలయ శిల్పం

శాసనమండలిలో ప్రశ్నోత్తరాలతీరుతెన్నులు

శాసనమండలికి ప్రశ్నలుపంపే హక్కు వుందా అయితే, అసెంబ్లీ అమలు చేసే అధికారం ఎంతదైనా వుంటుందా

కెనడా, వేల్స్ వంటి కొన్ని దేశాలలో రెండవ సభలో ప్రశ్నలు వేయడంవంటివి అనుమతింపబడడంలేదని చెప్పడం చాలా వింతగా వున్నది. బ్రిటిష్‌వారి హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో వారానికి రెండురోజులుమాత్రమే, అనగా మంగళ, బుధవారాలలో ప్రశ్నలు వేయడానికి అనుమతిస్తారు. అంతేకాక, రోజుకు మూడు నక్షత్రపు గుర్తు ప్రశ్నలను మించి అడుగరాదనడం గమనించదగిన విషయం. ప్రథమంలో రాజ్యసభలో కూడా

శ్రీ పిడతల రంగారెడ్డి

(శాసన సభాపతి)

ప్రశ్నలు వేయడానికి, జవాబు చివ్వడానికి వారంలో రెండు రోజులు మాత్రమే కేటాయించాడు. విమ్మట సభలోని అన్ని పక్షాలు అభ్యర్థించినందువల్ల వారంలో నాలుగు రోజులకు ప్రశ్నల రోజుల సంఖ్య పెంచబడింది

రాజ్యసభలో సోమవారం, మంగళవారం, బుధవారం, గురువారాలలో జరిగే సమావేశాలలో మొదటి గంట ప్రశ్నలు వేయడానికి, జవాబు చివ్వడానికి కేటాయించబడింది. అయితే, అదృష్టవశాత్తు శాసనమండలి ప్రారంభంమంచి దానిలో ప్రతి సమావేశంలో మొదటి గంట ప్రశ్నలు వేయడానికి ప్రమ్య ఎత్తుతం మంచి సమాచారాన్ని రాబట్టే ఈ ముఖ్యమైన హక్కు శాసనమండలి సభ్యులందరిచే తగు రీతిగా వినియోగించబడింది. అందరికి తెలిసినట్టుగా ప్రశ్నలడగడంలోగల ముఖ్యభావమేదనగా, సమాచారం రాబట్టడం, లేక కర్యం తీసుకొనవలసిందిగా ఒత్తిడి చేయడం. ఈ ప్రశ్నల సమయం సభ్యులు ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించిన దర్శనలలో పాల్గొనడానికి పరవరాశం కల్పిస్తున్నది. మంత్రులు వారి పరిపాలనలోని విధానాలను, లేక వారిచే తీసికొనబడే కర్యలను గురించి విశదీకరించడానికి, ఆ సమయంలో మంత్రులు చేయబడిన ప్రకటనల ప్రాముఖ్యతను వివరించడానికి ఇది అవకాశం కూడా కల్పిస్తుంది. వార్తా పత్రికల విలేకరులు వారి వార్తా పత్రికలో వాలాలను నింపడానికి ఎల్లప్పుడు పుష్కలమైన ఈ ప్రశ్నల సమయం అందజేస్తుంది. అంతేకాక, వార్తా పత్రికలలో చర్చించబడిన పెక్కు విషయాలను శాసనమండలిలోని ప్రశ్నోత్తరాలు దోహదకరంగా వుంటాయి.

శాసనమండలిలోని ప్రశ్నలలో 99 శాతం వ్యాఖ్యాత్మకమైన సమాధానాలను నోటీసు లివ్వబడకాయి. కార్యక్రమ నియమావళి ప్రకారం ఒక ప్రశ్నకు ఎత్తుతరమివ్వడానికి కనీసం 28 రోజుల నోటీసు అవసరం. వాటిలో మూడు విధాలైన ప్రశ్నలు కలవు. అవి ఏవనగా నక్షత్రపుగుర్తు ప్రశ్నలు, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు, స్వల్పవ్యవధి ప్రశ్నలు. ప్రశ్నల సమయానికి అనుబంధముగా, శాసనమండలి నిబంధనల ప్రకారం, ప్రశ్నలకుఇచ్చే ఎత్తుతరాల ద్వారా ఉత్పన్నమైన అత్యవసరమైన విషయాలను విశదీకరించే ఆవశ్యకత కోసం అర్థగంట చర్చ ఏర్పాటుచేయబడింది.

ప్రారంభంలో అడుగబడిన ప్రశ్నలు, వాటికిచ్చిన ఎత్తుతరాల సంఖ్య ఎక్కువగాలేదు. అయితే, వాటిసంఖ్య తర్వాత చాలా వరకు పెంచబడింది. ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించిన పెక్కు ప్రశ్నలకు ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహించే సభ్యులచే నోటీసు ఇవ్వబడినందువల్ల, శాసనమండలి ప్రశ్నల సమయం ఒకప్పుడు "ఉపాధ్యాయుల సమయం" అని పిలువబడింది

అయితే, ప్రమాణ ఉపాధ్యాయుల సమస్యలు సంబంధించిన విషయాలేకాక ఇతర విషయాలపై కూడా సభ్యులు నోటీసులు యివ్వడం ప్రారంభించడంవల్ల రాష్ట్రంలో అత్యావశ్యకమైన సమస్యలకు అన్ని పేరకులైన ప్రశ్నలు వేయబడి, ఎత్తుతరాలు యివ్వబడినట్లు చెప్పవచ్చు

ప్రశ్నల సమయంలో సభ్యులకు సమాచారమంతటిని అందజేయడానికి మంత్రులకు వీలుండదు కాబట్టి, అటి పరిస్థితులలో సమాచారాన్ని సేకరించి తగిన రూపంలో సభ వారిముందు పుంచగలరని మంత్రులు చెప్పారు. అట్టివి చాలా ఉదాహరణలున్నవి. అవి ఏవనగా సభ్యులు ప్రశ్నలతోను, లేక అనుబంధ ప్రశ్నలతోను కర్య తీసుకొనవలసిందిగా మంత్రులను ఒత్తిడి చేసినప్పుడు, మంత్రులు ఆ విషయాలను వివరించడానికి, లేదా వాటికి హామీ యివ్వడానికి లేదా వాగ్దానం చేయడానికి అంగీకరించారు. అలాంటి హామీలు అమలు పరచబడుతున్నవా లేదా అని గమనించడానికి నిబంధనలను అనుసరించి సభావతిచే ప్రభుత్వ హామీలపై ఒక కమిటీ వేయబడింది దానిక రవ్యమేమనగా సభకు యివ్వబడిన ఆ హామీలు. బాగానాలు అమలు పరచేటట్లు చూడడం. ఆ విధంగా అమలు పరచబడితే అని సంతృప్తికరంగా. సరాలంలో అమలుపరచబడినవా లేదా అని చూడడం. ఇవ్వబడిన హామీలను ఎడతెరిపిలేని మిత్రం ప్రభుత్వంచే ఎట్టి కర్య తీసుకొనడంలో అని రమగానడానికి ఆ కమిటీ అప్పుడప్పుడు (పీరియాడికల్) సమావేశం కావడం జరుగుతుంది.

ప్రతి సంవత్సరం ఆ కమిటీచే పరిశీలనకు ఒక నివేదిక సమర్పించబడుతుంది. 1958 నుంచి 1961 వరకు సభలో 1610 ప్రశ్నలకు ఎత్తుతరాలు యివ్వబడినాయి అయితే, 1962 నుంచి 1966 వరకు 1332 ప్రశ్నలకు 1967 నుంచి 1971 వరకు 1904 ప్రశ్నలకు ఎత్తుతరాలివ్వబడినాయి.

దీన్ని బట్టి ప్రశ్నల సమయానికి చాలా వరకు విలువొగిలిపబడుతున్న విషయం విదితమే. ఈ రీతిగా సభ్యులకు శాసనమండలి నిబంధనలలో 70 వ నిబంధన ప్రకారం మండలి సభ్యులు అధ్యక్షునివద్ద పూర్వానుమతిపొంది అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల ఏ విషయమైనా మంత్రి దృష్టికి తీసుకురావడానికి వీలవుతుంది అప్పుడు మంత్రి దానిపై ప్రకటన చేయవలసివస్తుంది. ఆ సమయంలో ఎట్టి చర్చ చేయబడదు. ఒక రోజున ఒక విషయం మాత్రమే తీసుకు రావచ్చునని నిబంధనలో వున్నప్పటికీ, ఆ విధంగా అ విధంగా ఎప్పుడూ అనుసరింపబడలేదు 70వ నిబంధనప్రకారం కొన్ని సమయాలలో ఎనిమిదికంటె ఎక్కువ సంఖ్యలో విషయాలు చేయబడినవి కాని, ప్రస్తుతం నిబంధనలలో ఇటీవల తెచ్చిన మార్పుల ఫలితంగా ఒకే సమావేశంలో అలాంటి విషయాలు అయిదుకంటె ఎక్కువగా వుత్పన్నం చేయకూడదు.

ప్రశ్నల అనంతరం ఎవరైనా మొదలు పెట్టడానికి ముందుమాత్రమే అలాంటి విషయాలు వుత్పన్నం చేయవలసివుంటుంది తర్వాత అట్టి వివరణ చేయడానికి వ్యవధి కావాలని కూడా మంత్రి అడుగవచ్చు.

ప్రారంభంలో సభ్యులు ఈ నిబంధనను ఉపయోగించలేదు కాని, తర్వాత ఇది చాలా ఎక్కువగా వినియోగించబడింది ప్రశ్నలసమయానికి తర్వాత చాలాకాలం ఒక గంట కాలానికి పైగా ఇది ఉపయోగించబడింది. అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాలను తీసుకువడానికి సభ్యులచే ఈ నిబంధన సద్వినియోగం చేయబడింది. ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలు చెల్లించబడని పరిస్థితులలో అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాలపై ప్రభుత్వం దృష్టిని ఆకర్షించే నోటీసులు ఆ విషయంపై ఇవ్వబడినవి. అలాంటి నోటీసులు "అడ్మిట్" చేయబడి, సభలోనికి తీసికొని రాబడినప్పుడు సర్వసాధారణంగా ఈ విషయంలో పూర్తి పరిపాలనాయంత్రాంగం కదిలింపబడి, అన్నివ్యవహారాలు పూర్తిచేయబడి వారికి వేతనాలు చెల్లించడానికి పెంచవలసి కర్యతీసుకొనబడింది.

అత్యవసర విషయాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేటి (కాల్ అటెన్షన్) నోటీసుల క్రిందకు వస్తాయి. ప్రజలకున్న వివిధ రకాలైన యిబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే నిమిత్తం అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చే విషయాలను సంబంధించిన నిబంధనద్వారా అధిక ప్రయోజనం కలిగింది ఆ నోటీసులద్వారా ప్రభుత్వ దృష్టికి తేబడిన యిబ్బందులను గురించి కర్య తీసుకొనడానికి ప్రభుత్వం ఎల్లప్పుడు అప్రమత్తతతో వుంటుంది.

ప్రాంతీయాభివృద్ధిసంఘాలు ఎదుర్కొనవలసిన సమస్యలు

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు, మూడు ప్రాంతాలకు డెవలప్‌మెంట్ కమిటీల నియామకంతో పట్టుత్రాత పథకం అమలు ప్రారంభమైనదని చెప్పవచ్చు ఈ ప్రాంతీయ అభివృద్ధి సంఘాలలో రెండింటికి ఉత్సాహవంతులు, యువకులు, పేరొందినవారైన వారు- శ్రీ పి. జగన్నాథరావు, శ్రీ కె. వి. నరసప్పలు- వెయిర్మన్‌లు కాగా, మూడవ కమిటీకి నాజస్యం, నవయువతి, సామర్థ్యం మూగిలివించిన శ్రీ రేబాల దశరథరామిరెడ్డి అధ్యక్షులు ఈయన మేమన నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర వుంది. మహారాష్ట్రమానికి అయన ఎనలేని సేవ చేశారు.

రాష్ట్ర ప్లానింగ్‌బోర్డు సభ్యులుగా తనకు సహాయం చేయడానికి అత్యంత సమర్థులైన వారిని మన ముఖ్యమంత్రి ఎంచుకున్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, మానవబలాన్ని, వనరులను దృష్టిలో పెట్టుకుని నిర్దిష్ట కాల వ్యవధిలో అయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పథకాలను రూపొందించడం రాష్ట్ర ప్లానింగ్‌బోర్డు ప్రధాన

శ్రీ జి. చంద్రశేఖరం

లక్ష్యం, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల సమస్యలను నిర్ణయించి, అలాంటి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణయించి, వాటిని సమన్వయపరచడం ఈ బోర్డు లక్ష్యాలలో ఒకటి.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ అభివృద్ధి పథకాలు

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అంటే తెలంగాణా, రాయలసీమ, కోస్తా జిల్లాలు అనే మూడు ప్రాంతాల అభివృద్ధి అన్నమాట. ఈ మూడు ప్రాంతాలలోని వనరులు, అవసరాలు, వాటి అభివృద్ధికి గల అవకాశాలను ఇక్కడ చర్చించుదాము.

కోస్తా జిల్లాలలోకూడా వెనుకబడిన ప్రదేశాలు అనేకం వున్నప్పటికీ, ఈ మూడు ప్రాంతాలలోను అని అభివృద్ధిచెందినవని చెప్పవచ్చు ఇక్కడ నీటిపారుదల కొరకు జరిగిన కార్యక్రమాలు బాగా వున్నాయి. మౌలికమైన వ్యవస్థ పటిష్టంగా వుంది. కోస్తా జిల్లాలలోని కొన్ని ప్రదేశాలు వ్యవసాయి విస్తీర్ణం సాధించాయి ఇక్కడి ఖనిజ సంపద బాగా వున్నదికాగా కోస్తాజిల్లాల అభివృద్ధి అంటే ఆర్థిక వ్యవస్థలో కొంత పైచివ్వం అవసరమన్నపుడు ముందుగా విశాఖపట్నం, గుంటూరు విజయవాడలను బాగా అభివృద్ధిచేయాలి ఇక్కడ వ్యవసాయోత్పత్తులకు పరిశ్రమ మార్కెటింగ్ సౌకర్యాలను అన్వేషించాలి. కోస్తా ఆంధ్ర ప్రాంతంలో ఈ కింది విధంగా అభివృద్ధి జరగాలి. (1) వాయవ్య ప్రాంతంలో వున్న గిరిజన ప్రాంతాల అభివృద్ధి (2) గిరిజన తర వాన్—డెల్టా ప్రాంతాలలో ఇరిగేషన్ సౌకర్యాల అభివృద్ధి. ఈప్రాంతంలో కనీస పంటల పద్ధతిని విస్తరించాలి (3) డెల్టా నీటి సమస్య పరిష్కారం. డెల్టా ప్రాంతంలో మార్కెటింగ్ సౌకర్యాల అభివృద్ధి. కోస్తా చెందువున్న వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి మత్స్య పరిశ్రమ అభివృద్ధి.

రాయలసీమ

ఈప్రాంతంలో సహజవనరులకు సర్వేలు, పరిశోధనలు జరగాలి. ఇందుకు అవసరమైన సాంకేతికాభివృద్ధికి పెట్టుబడులు కావాలి. అయితే, అందుబాటులోవున్న పరిమిత పద్ధతిని సద్వినియోగం కొంతవరకు జరగవలేదు ఇక్కడ వర్షాలు చాలా తక్కువ అవిరామా అధారపడగనని కాపు. అందువల్ల పశుపాలన వ్యవసాయంపల్లనేలాభంలేదు మెట్ట వ్యవసాయాన్ని కూడా అభివృద్ధి చేయాలి. మెట్ట ప్రాంతంలో లభించే కొద్ది నీటిని సద్వినియోగం చేయాలి ఇక్కడ వర్షం ప్రాంతాలను బాగా అభివృద్ధి చేయాలి.

తెలంగాణా

ఇటీవల జరిగిన అభివృద్ధివల్ల హైదరాబాద్ మ్యూజియంద్రంగా రూపొందింది. నాగార్జునసాగర్, పోతంపాడు ప్రాంతాలలో నీటి వనరులను సద్వినియోగం చేసే తెలంగాణా ప్రాంతానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. హైదరాబాద్‌తోపాటు కొత్తగూడెం రామగుండం ప్రాంతం అభివృద్ధి హైదరాబాద్ పరిసరాలోని వరంగల్లు మహబూబ్‌నగర్ మొదలైన వాటి అభివృద్ధివల్ల ఈ ప్రాంతం స్వరూపం ఇలా వరకు మారిపోతుంది దక్షిణ తెలంగాణా చాలా వెనుకబడి వున్నంద

"ఖైదీ బాబాయ్"లో నిమ్మకాయ, జానకి

'ఆడపిల్లల తండ్రి'

ప్రముఖ దర్శక-నిర్మాత శ్రీ కె. ప్రత్యగాత్మ చిరంజీవి శ్రీ కె. శ్రీనివాసరావు అయిన ప్రతిభా విశేషాలు ఇంతకాలంగా ఆకట్టుకుని ప్రభుత్వంగా దిగ్భ్రమత్వం చేసుకుని ప్రభుత్వంగా దిగ్భ్రమత్వం చేసట్టబడేకాక సత్య ఎంటర్ ప్రైజెస్ పతాకం క్రింద చక్కని యితివృత్తంతో సాంఘిక చిత్ర నిర్మాణానికి పూనుకున్నారు.

డి సింధు ఒకటవ తేదీన ప్రసాద్ స్టూడియోలో తొలి షెడ్యూల్ ఆరంభం అయింది. మొదటి దృశ్యం శ్రీ నాగభూషణం: భారతమీద నివముగ అభినేత శ్రీ చంద్రశేఖరరావు కెమెరా స్విచ్ ఆన్ చేయగా ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ సారథి శ్రీ ఆసుమోలు వెంకట సుబ్బారావు క్లాప్ కొట్టగా చిత్రీకరించారు.

సుశీల పాడిన రెండు పాటలు విజయా గార్డెన్స్‌లో రికార్డుచెయ్యబడ్డాయి. పైపాటలు చిత్రంలో భారతి అందం మీద చిత్రీకరించారు.

కృష్ణరాజు, నాగభూషణం, రాజబాబు సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, గిరిబాబు, రావి కొండలరావు భారతి, జయసుధ, పద్మప్రియ, తదితరులు ముఖ్యభూమికలు నిర్వహిస్తున్నారు.

మాటలు: తిమిడిపాటి రాధాకృష్ణ, కెమెరా: ఎ.ఎస్.ఆర్. కృష్ణారావు, సంగీతం: టి. తలపతిరావు; ఎడిటర్: శ్రీహరి కథ: నిర్మాత దర్శకత్వం: కె శ్రీనివాసరావు, నిడుదల: సమయాన

ఇంటింటి కథ

కాకర్ల కృష్ణ నిర్మిస్తున్న లక్ష్మీ రమణ కంబైన్స్ "ఇంటింటి కథ" చిత్రం పన్నెండు రీళ్ళు పూర్తయింది. ఈ చిత్రానికి సంభాషణలు కామెడీ సన్నివేశాలు ఈ మధ్య విక్రమ్ స్టూడియోలో ఏర్పాటైన ఈ సమావేశాలు ఈ చిత్రానికి సంగీతం అందించిన కె. చక్రవర్తి, సుమ, భాలూచేతుడ్డి చిత్రీకరించారు.

కృష్ణ, చంద్రకళ నాయకా నాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నిమ్మకాయ, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, అంజలీదేవి, రమాప్రభ, హేమలత మొదలైన నవారంతా నటిస్తున్నారు.

ప్రఖ్యాత నవలా రచయిత్రి శ్రీమతి రంగనాయకమ్మ సంభాషణలు సమకూర్చిన్న ఈ చిత్రానికి గల భావ వైచిత్రంగా ప్రముఖ ఎడిటర్‌గా వున్న శ్రీ కె. సత్యం ప్రభావంగా దర్శకత్వ బాధ్యతను చేపట్టారు.

ఇంతవరకు ఆరుద్ర, కొసరాజు, నారాయణరెడ్డి వ్రాసిన మూడు పాటలు. పనిసరి కృష్ణమూర్తి, నందివాడల నృత్య దర్శకత్వంలో చిత్రీకరించారు. ఇంకా మూడు పాటలు చిత్రీకరించవలసి వున్నది.

రమేష్ నాయుడు సంగీత సారథ్యాన్ని వహిస్తున్న ఈ సమస్త్రల నాంపిక చిత్రానికి వి. భాస్కరరావు కెమెరాను, వి. భాస్కరరాజు కళను, శరత్‌బాబు సహకార దర్శకత్వాన్ని, భాజాపీర్ సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.

కామినేని ప్రసాద్ సమర్పిస్తున్న ఈ చిత్రం ఆంధ్రలో జోతి పిక్చర్స్ ద్వారా, నైజాంలో ఏలైడ్ ద్వారా విడుదలవుతుంది.

'కోడెనాగు'

పుకారు చెయ్యేళ్ళనాటి జాన జిమ్మడి నరసింహరావుల మహోన్నత్రి తెలుగునాట నిర్మించబడ్డ కోడు. అదే నేటి చంద్రగిరి కోట.

అదంతా గత వైభవం. ఇప్పుడక్కడ మనకు మిగిలింది ఆ వైభవ చిహ్నాలైన శిథిలాలు మాత్రమే. మరొకొన్నాళ్ళకు అవీ మిగలకపోవచ్చు. ఆ ప్రదేశం చంద్రగిరి తర్కిత్రే హుసిపోవచ్చు అలా జరక్కుండా—

మరుగు పడిపోతున్న చంద్రగిరి కి రక్షిస్తూ జీవం పోశాడు ఒక విద్యార్థి. అతని పేరు నాగరాజు. ఇది తలిదండ్రులు పెట్టిన పేరు. పొరుగూరికి పెట్టిన పేరయిన నాగరాజు స్థానం పెట్టినప్పుడు "కోడెనాగు". అంటా ఆ పేరుతోనే పిలుస్తారు. అలా పిలిపించుకోవటం నాగరాజుకు ఇష్టం.

నాగరాజు తానుగా ఎవరి తొలికి వెళ్ళడు. తన తొలికెవరో నా దగ్గరకొ.....వచ్చిరుచు. కోడెనాగా అంతేగా! ఏమయితేనేమి... పూర్వం వాళ్ళందరి దృష్టిలో నాగరాజు వచ్చి రాడి.

నిజానికి నాగరాజు చాలా మంచివాడు. ఒకచేతో పాలుపోస్తూ, మరోచేతో చావగొడ్తాడు. ఇదంతా నాగరాజుకు మహామంచి. వాళ్ళందరి ఆ కోటలోని రాళ్ళు రప్పలే నడుచుని నమ్మతారు. తన శత్రువులు వాడితోనే చెప్పుపుంటారు. ఎప్పుడూ వాటి మధ్యనే వుంటాడు. అలాగే నాగరాజుకు అల్లీయలే లేరని చెప్పలేము. నాగరాజు దైనందినంగా ఆరాధించే వ్యక్తి ఒకరున్నారు. అదుసే రామశర్మ మాష్టారు.

ఎతిన మొగ దిండని ఆ కోడెనాగు హృదయంలో విడమలేసారు. అతని బురలో పనిచేసేది అన్యాయాన్ని సహించని అవేశమనని రామశర్మ మాష్టారుకు మాత్రమే తెలుసు. ఆ విషయం నాగరాజుకూ తెలుసు. ఏనాటికైనా తన శత్రువు చేతనే గర్భించ దగినంత గొప్పవాడవుతాడని మాష్టారు విశ్వాసం. అందుకే పిడ్డలులేని రామశర్మ దంపతులు నాగరాజును తమ బిడ్డగా ఎంచుకున్నారు; పెంచుకున్నారు. ఆశలన్నీ అతని మీదే వుంచుకున్నారు; నాగరాజు వారి విశ్వాసాన్ని వమ్ముచేయలేదు. వీరూ రామశర్మ మాష్టారు గీచిన గీటు దాటలేదు.

కాని, నాగరాజు ఆవేశం ప్రతిత్యం అనేక సమస్యలను సృష్టిస్తూ వుంటుంది. వాటినుంచి తన శిష్యుని రక్షించుకోవ ఎంతో మాష్టారు పని సరిపోతూ వుంటుంది. అయినా, ఒకరినొకరు విడువలేదు. నాగరాజు ఒక్క మాష్టారుకు తప్ప చంద్రగిరిలో మరెవ్వరికి తలవంచడు. ఆ గురుశిష్యులది చిత్రమైన అనుబంధం.

రెండు మనసులు ఒకటైతే చూచి ఓర్చుకోలేని సమాజం వాళ్ళ అనుబంధానికి అడుగడుగునా అవాంతరాలు కల్పించింది. నాగరాజు కోసంతో బుసకొట్టే రామశర్మ మాష్టారుకు ముందుకు నెట్టింది. దానితో ఆ గురుశిష్యు లిద్దరికి అనేక అగ్నిపరీక్షలు ఎదురయ్యాయి. ఆ దావానలంలో వాళ్ళిద్దరేకాదు, మరెందరో చిక్కుకున్నారు. అందరి జీవితాలు పెను తుఫానులో చిక్కుకున్న నావ అయ్యాయి. ఆ కన్నీటి తెరటాల మధ్య నాగరాజు చెక్కుచెదరకుండా నిలిచాడు. సంఘం కళ్ళు తెరిపించాడు. చంద్రగిరి చరిత్రకు మరొక వెయ్యేళ్ళు జీవం పోశాడు.

ఆ నాగరాజు కథే కొమాడి పిక్చర్స్ వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన "కోడి నాగు" చిత్రకథ

ఇందులో శోభన్ బాబు, జగ్గయ్య, ఆత్రేయ, రాజబాబు, అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, భూపాళ, ముక్కామల, రావు గోపాలరావు, రామన్న పంతులు, నిహెచ్, కృష్ణమూర్తి, డాక్టర్ రమేష్, పాలేటి మున్నగు నటులతోపాటు లక్ష్మీ, చంద్రకళ, సూర్యకాంతం, విజయ, పుష్ప కుమారి, శ్రీరంజని, రూప్సీరాణి మున్నగు నటీమణులు నటించారు.

తా. రా. సుబ్బారావు రచించిన ఈ చిత్ర కథకు ఆచార్య ఆత్రేయ సంభాషణలు వ్రాశారు. ఆత్రేయ, మల్లెమాల లిరుపులు వ్రాసిన పాటలకు పెండ్యాల నాగేశ్వరరావు సంగీతం నిర్వహించారు. కెమెరా: కె. ఎస్. ప్రసాద్. దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు. నిర్మాత: ఎం. ఎస్. రెడ్డి.

ఈ "కోడెనాగు" చిత్రాన్ని విజయా పిక్చర్స్‌వారు ఆంధ్రలోను, శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్‌వారు నైజాంలోను, జయలక్ష్మీ పిక్చర్స్‌వారు రాయలసీమలోను, విజయశ్రీ పిక్చర్స్‌వారు చిత్తూరు జిల్లాలోను, సుధా చిత్రవారు కర్నాటకలోను 1974 ఫిబ్రవరి మాసంలో విడుదల చేయనున్నారు. ప్రెస్ రిలేషన్: శ్రీకృష్ణ.



బెంగుళూరులో "షోలే" 70 ఎమ్. ఎమ్. హిందీ చిత్రం దాదాపు షూటింగ్ జరుగుతున్న సందర్భంలో ఎడమ నుంచి కుడికి ధర్మేంద్ర, హేమమాలిని, తారాచంద్, బల్ జత్య, దర్శకుడు రమేష్ సిప్పీ, అమితాబ్, సంజీవ్, కపూర్ కుమార్ బల్ జత్య, ద్వారకా దివేచ.

చిత్రజ్యోతి

సుకేహరాం

రాజేష్ ఖన్నా, అమితాబ్ బచ్చన్, రేఖ, సిమి, అప్రాణి, ఓం శివపురి, మదన్ మోహన్, జయశ్రీ టి మనిషా, దుర్గాభోటే మున్నగు వారితో ఎస్. ఆర్. జె. ప్రొడక్షన్స్ కంబైన్స్ ఈస్టుమన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం "సోయా-విక్రమ్" అనే స్టంట్ చిత్రం ఒకడు పేద — ఒకడు సంపన్నుడుగా — ఒకరు కార్మిక ప్రతినిధిగా, మరొకరు పారిశ్రామికుడుగా తీవ్ర సంఘర్షణను ఎదుర్కొన్న చిత్రం.

హృషికేష్ ముఖర్జీ డైరెక్షన్ చేసిన ఈ చిత్రానికి మాటలు గోల్డీ. పాటలు ఆనంద్ బక్షి వ్రాయగా, ఆర్. డి. బర్మన్ సంగీతం సమకూర్చారు.

శ్రీ విజయలక్ష్మీ పిక్చర్స్ ద్వారా జనవరి 26 న ఆంధ్రలో విడుదలకాబోతున్న చిత్రమిది.

ధర్మా

పల్లుకోడాండ్ పారిపనులు అహోరాత్రులు గాలిస్తున్నప్పటికీ పేద ప్రజలు అభిమానించిన అందిపోటు దొంగకథ "ధర్మా" రేఖ సమీక్షిస్తూ. ప్రాచ్. బిందు, అతిథి, మదన్ పురి అంజలి కాదం, రమేష్‌దేవ్, అనిల్ దేవ్, మోహన్‌బాబు నటించిన ఈ చిత్రంలో బోనియా నాహిత, వర్మాల్, జయశ్రీ టి. చంద్రశేఖర్‌లు కూడా ప్రత్యేక పాత్రలలో కనిపిస్తున్నారు.

ఎస్. కె. కపూర్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన యీ చిత్రానికి దర్శకుడు చాందే కథ వ్రాశాడు. ఎహసాన్ రిజ్వీ మాటలు, పెర్క మల్లిక్ పాటలు వ్రాయగా, సోనిక్ ఓమీదా సంగీతం సమకూర్చిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో ఎస్. ఎస్. పిలింస్‌వారు త్వరలో విడుదల చేస్తున్నారు.

చిత్రసమీక్ష :

ఇంతెజార్

క్రొత్త తారలతో చిత్రాన్ని నిర్మించే అలవాట్లు లేకున్నా పిలింస్ నిర్మాత మోహన్ సెగల్ ఈచిత్రంలో రాకేష్‌పాండే, బలదేవ్‌భోస్లా, మహేంద్రనందు, రింక్ జైస్వాల్, పద్మిక్షికపిల మున్నగు క్రొత్త వారితో, వికాల్ ఆనంద్, అవారి, లీలా మిశ్రా, బి. ఎస్. జోహర్, మోహన్‌చోటి లతోనిర్మించిన ఈచిత్రరథం మళయాళంలో ఎలుపురి ప్రశంసలు పొందిన "అతిమకరి" మూలకథ.

శ్రీ ఎవ్వటికి శ్రీయే! లేనిపోని ఆశ మాటాలతో పురుషుని దేహిలిచినా ఆవిరికి అతని విడన చేరకపోవుటు! యువ్వనోద్రేకంలో వర్తాత ఎమవుతుందో కూడా ఆలోచించక శీలాన్ని అర్పించి, అతనిచేత తిరస్కరింపబడి, ఒక దియార్థ హృదయ సంరక్షణలో, పెరిగిన అపద్బాంధవుడివల్ల తుదకు తన ప్రియుడివద్దకు చేరుతుంది. ఈ చిత్రంలో నేడు దేశంలో వున్న దొంగ స్వామిరుమిదు. వారు చేస్తున్న అయాయత్యాలు మీద కూడా కొంత ఉపకథ చేర్చబడింది.

క్రొత్తవారిలో రింకూ జైస్వాల్, బలదేవ్ భోస్లాలు అగాఢనకంగా వున్నారు.

చిత్రంలో అక్కడక్కడా కొన్ని లోటుపాట్లు వున్నప్పటికీ దర్శకుడు మోహన్ సింగ్ కవియా దర్శకత్వం బాగానే వుంది. చిత్రగుప్త సంగీతంలో, వర్మామలిక్ వ్రాసిన పాటలన్నీ బాగున్నాయి. పూర్ణ రిలీజ్‌వారు విడుదల చేశారు. —కె.

"రహోని రిస్మత్‌కి"లో రేఖ

"ధనవంతులు-గుణవంతులు" లో రాజసులోచన, సత్యనారాయణ

సినీ థియేటర్ల యజమానుల ఇబ్బందులు

విజయవాడ శ్రీ రామాటాకీస్ ప్రొప్రయిటర్ శ్రీ టి.అదినారాయణ మొన్న హైదరాబాదులో రాష్ట్ర చీఫ్ ఎంటర్‌టైన్ ఇన్‌స్పెక్టరును కలవబోయి ఈ కింది విషయాలను వివరించారు:

"డి పారం ఎలక్ట్రికల్ సరిఫికెట్ పొందడంలేదు ముందు ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు వచ్చి చెయ్యవలసిన పని మెట్రోగాఫ్ చట్టంలో లేని లోపాలను చూపిస్తున్నారు. విజయకి. వారు ఈ సందర్భంలో సినిమెటోగ్రాఫ్ చట్టం ప్రకారం ఏవైనా లోపాలు వుంటే చేర్చాలి కాని. ఇండియన్ ఎలక్ట్రిసిటీ రూలు ప్రకారం లోపాలు కాదు. ఈ లోపాలను చేర్చాక్కన్న తరువాత అవి తొలగించబడినట్లు లైసెన్సు పొందిన ఎలక్ట్రిక్ కంట్రాక్టర్ నుంచి యోగ్యత పత్రాన్ని తీసుకురమ్మని అడిగిస్తున్నారు. ఈ లైసెన్స్‌డ్ కంట్రాక్టర్లు ఏ ప్రతిని హైకోర్టు రద్దు చేసింది.

అలాగే థియేటర్‌లో ఎగ్జిక్యూటివ్ ఏర్పాటు చేసేముందు అధికారులు థియేటర్‌కు చెందిన మొత్తం "వైరింగ్ డయాగ్రం" రావాలని కోరుతున్నారు. నిబంధనలప్రకారం మొత్తం "డయాగ్రం" సమర్పించవలసిన అవసరం లేదు.

ఈ విషయాలన్నింటిని చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ పాటించాలంగా విని. వీటిని అమలుపరచవలసిందిగా విజయవాడలోని అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరీకు ఆదేశాలు పంపారు.

విజయవాడలో "భూమి కోసం" చిత్ర నిర్మాణ బృందం

విజయవాడ, జనవరి 19— కడపటి మూడు నెలలుగా అనువాదం పిక్చర్స్ యూనిట్ కృష్ణా, గుంటూరుజిల్లాలలో తమ కొత్త తెలుగు రంగుల చిత్రం "భూమి కోసం" నిర్మిస్తున్నారు. డిసెంబరు 9 వ తేదీనుంచి భక్కపట్నం 13 మైళ్ళ దూరంలో గల అవనిసెర్కలంగ్రామంలో ఈ యూనిట్ విడిదిచేసి సమీప గ్రామంలో "అవుట్‌డోర్ వర్క్" చేస్తున్నది.

మార్చి రెండవ వారానికి చిత్రం విడుదల చేయడానికి నిర్ణయించుకుని కృషిచేస్తున్నట్లు సంస్థ అధినేత, చిత్ర దర్శకుడు శ్రీ కె.వి.జి. తిలక్ మొన్న రాత్రి జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

ఆద్యుదయ బాబాయిగల ఈ దర్శకుడు సరిక్రొత్త ఎత్తుగడలో, అలోచనాత్మకమైన కథావిధానంతో, అరిచేసిన నటీనటులతోపాటు మంచి దివ్యమైన పర్వలక్షణాలు, హాస్యరంగం మాత్రం నటీనటులతో చిత్రాన్ని ఇప్పటికి డిస్ట్రిబ్యూటర్‌లో ఎవిలిచుండా 13 రీళ్ళు పూర్తిచేశారు.

తొలుత డాక్టర్ కోనేరు సుదుమాదన రావు నూతన నటి "ప్రభ"ను, నిర్మాత దర్శకుడు శ్రీ తిలక్‌ను పరిచయం చేశారు.

చిత్ర నిర్మాత, దర్శకుడు శ్రీ తిలక్, పొట్టిగ్రామ రామకృష్ణ సంగీతం పెండ్యాల, పాటలు శ్రీ శ్రీ, కొసరాజు, మరొక అజ్ఞాత కవి; నటీనటులు. ప్రభ (నూతన నటి— తెనాలి) జమున, అనంద్యాకంగా నూతన నటీ నటులతోపాటు సిమ్మడి, చలం, జగ్గయ్య మున్నగువారు.

పుస్తకాలు

భారతీయ మిత్రులైన విదేశీయ ప్రముఖులు

ఒక కయిస్కు, ఒక కర్జన్‌కు మాత్రమే కాక, ఒక బర్కుకు, ఒకబైర్లీకుకూడా జన్మభూమి కావటం బ్రిటన్ మనకు నిధర్శనం. చరిత్ర ప్రారంభమయినదగ్గరి నుంచి అనేక జాతులు సామ్రాజ్యాలు స్థాపించాయి కాని. వాటిలో ఏవీ కూడా బ్రిటిష్ సామ్రాజ్యంవలె ప్రపంచ పరివ్యాప్తం కాదు.

అయితే, బ్రిటన్ గొప్పతనం ఇదొక్కటే కాదు. ఇతర సామ్రాజ్యాల దేశాలలో వలె కాక, ఇంకా దేశాలను బ్రిటన్ అధీనంలో వుంచుకోవటానికి ప్రయత్నించేవారు. లేదా అ సూచిన ప్రజలకు క్రమేణ స్వాతంత్ర్యం లభించాలని కోరేవారు బ్రిటన్‌లో చాలా మంది వుండటమే దాని ఘనతకు కారణం.

"ఫాదర్ ఫ్రెండ్స్ అఫ్ ఇండియా ఫ్రీడమ్"అన్న పేజీతో శ్రీ పి.కోదండరావు వ్రాసిన గ్రంథంలో ఇలాంటి బ్రిటిషువారి జీవిత చరిత్రలే ప్రాయగా కానవస్తాయి. (రి పి. టి. ఐ. బుక్ కంపెనీ. బెంగుళూరు—4. వెల 12 రూపాయలు)

ఎడ్మండ్ బర్క్, జాన్‌బైర్లీ వంటివారి చరిత్రలు ఈ గ్రంథంలో లేకపోయినా, మన దేశంలో సహగమన దురాచారాన్ని నిర్మూలించిన లార్డ్ విలియం బెంటిక్, మన దేశంలో మొట్టమొదటగా పాశ్చాత్య విద్యను ప్రవేశపెట్టిన లార్డ్ మెకాలే, భారత జాతీయ కాంగ్రెసు స్థాపకుడు శ్రీ ఎ. ఓ. హ్యూమ్, అలాగే లార్డ్ రిప్పన్, సర్ విలియమ్ వెడర్‌బర్న్, సర్ హెన్రీ కాటన్, అల్‌ఫ్రెడ్ వెబ్, ఎర్స్కిన్ పెర్టన్, బి. జి. హార్నిమన్, చార్లెస్ బ్రాడ్లా, అనిబిసెంట్, సి. ఎఫ్. ఆండ్రూస్ వ్రాసిన చరిత్రలు దీనిలో వున్నాయి. దీనిలో అట్లీ జీవిత చరిత్ర చేర్చకపోవటం బాగానే వున్నది కాని, రామ్‌సే మెక్‌డోనాల్డ్ చరిత్ర చేర్చకపోవటం అంత బాగాలేదు. ఇండియా స్వాతంత్ర్యానికి మెక్‌డోనాల్డ్ విధానాలు కలిగించి వుండకపోతే, భారతదేశం తన స్వాతంత్ర్యంకోసం అట్లీ ప్రధాని అయ్యేవరకు నిరీక్షించవలసి వచ్చేదికాదు.

అలాగే బ్రిటిషువారు కాని భారతీయ మిత్రులుకూడా చాలామంది వున్నారు. వారిలో హాక్స్ మిల్లర్, జె. టి. సండర్లాండ్‌ల జీవిత చరిత్రలు ఈ గ్రంథంలో వున్నాయి.

లిబరల్‌వాది, పవనవర్గం, ప్రాంతీయ తత్వాల వ్యతిరేక, నిర్భయుడైన మేధావి అయిన శ్రీ కోదండరావు ఎనభై సంవత్సరాలు దాటినా తన మానసిక తారుణ్యాన్ని కోల్పోలేదు. ఆయన రచనలో ఇంకా తగిగి వున్నాయి. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఈ విదేశ మిత్రులు వ్రదర్శించిన త్రిద్రాపకుతులు మరువరానివి.

రాశిచక్రం

	కుజ		శని. కేతు
సూర్య, బుధ. గురు. శుక్ర	రాశిచక్రం		
రాహు			

20-1-74 మొదలు 26-1-74 వరకు

మేషం : అశ్విని. భరణి. కృత్తిక. 1 పాదం.

ఈ వారం అనేక విధాల తృప్తికరంగా వుంటుంది. స్వగృహితో, పెద్దవాళ్ళతో సర్దుకొనగలుతారు. మీలో మొండిధైర్యం వస్తుంది. ఆ ధైర్యంతో ఎటువంటి పనిలో నయినా ముందుకు పోగలుగుతారు. మకర రాశిలోని సూర్య, బుధ, గురు, శుక్రుల వృత్తి, వ్యాపారాలలో వెలుగుదారి చూపిస్తాడు. ఈ వారం మొదటి ఒకటి, రెండు రోజులలో డబ్బు బిడ్డు చాల ఎక్కువగా వుంటుంది అయితే, ఆ తరువాత చిక్కులు, తగవులు, గౌరవ మర్యాదలు పెరుగుతుంది. 23, 24 తేదీలలో ప్రయాణాలు; విద్యా వ్యాసంగాలు.

వృషభం : కృత్తిక. 2. 3. 4. పాదం రోహిణి. మృగశిర 1. 2 పా

మీతో కలిసివుంటూ మీకు సహాయం చేస్తున్న ఒక ఆప్తుడు ఈ వారం మొదట్లో నగరంలో మీ దగ్గరనుంచి వెళ్ళిపోతాడు. ఈ కారణంవల్ల మీకు కొంత యిబ్బంది పడతారు. వ్యవహార సందర్భాలలో మీరు చాలా జాగ్రత్తగా వుండాలి. మీ ఆలోచనలకు ఎదురు దెబ్బలు వస్తూ వుంటవి. మీరు గాబరాపడవద్దు. వ్యాపార, ఉద్యోగాలలో ఈ వారం రసవాదయం బాగా తృప్తికరంగా వుంటుంది కొత్త వ్యాపారాలు ప్రారంభించగలుగుతారు. 25. 26 తేదీలలో ఆరోగ్యం; ఆప్తులనుంచి శుభవార్తలు.

మిథునం : (మృగశిర పా. 4. 5 పున ఆర్ద్ర 1. 2. 3 పా.

ఈ వారం బాగా యోగదాయకమయిన వారం. తృప్తికరమయిన మంచి పరిణామం పొందుతారు. అనీ సంపాదించుకొంటారు. దానినుంచి లాభం పొందుతారు. మీకు బంధువుల నుంచి రావలసిన వున్న డబ్బు వస్తేవంగా వస్తుంది. మీసహాయం కోసం మీరు పనకూర్చుకొన్న వారు ఈ వారం మిమ్మల్ని బాగా చికాకుపెడతారు. ఆ చికాకులలో మీరు లాభం పొందుతారు. శుభకార్యాల ప్రయత్నాలలో ఈ వారం మీరు విజయం పొందుతారు. కొన్ని కచేరీలలో గెలుస్తారు. ఉద్యోగం దొరుకుతుంది. 22. 23 తేదీలలో ప్రయాణ. లాభాలు; వ్యాపారాభివృద్ధి.

కర్కాటకం : (పునర్వసు. మిత్యమి. ఆశ్లేష)

కూడావున్నవారు మిమ్మల్నిలక్ష్యపెట్టకుండా ఎదుస్తున్నా మీరు లక్ష్యంచేయకుండా వ్యవహారాలు సాగించడంలో మీరు విజయంపొందుతారు ఆ పేదీకోడలు ఆశ్చర్యపోతారు. ఈ వారం మీ ధనాదాయం సమృద్ధిగావుంటుంది. విజయం విమర్శించి చూసే అంత ఆదాయం రాబడానికి చేయవలసినంతక్రమం మరు చేసివుండరు. అదంతా కాలాపుకూలత. విద్యావ్యాసంగాలలో ఈ వారం చాల సంతృప్తికరంగా వుంటుంది. పన్ను అనారోగ్యాలు కనపడినా. అవి పర్యుకుపోతవి. 22. 23 తేదీలలో అధికారులవల్ల కార్యాలాభాలు; మంచి సహవాసం.

సింహం : మఘ. పుబ్బ. ఉత్తర 1 పా

ఈ వారం ఆశాంతిగా వుంటుంది. ఈ వారం ఖర్చు లెక్కువ. ఏ ఖర్చు తగ్గించడానికి వీలు కనపడదు. అయితే, అందుకు అవసరమైన పెట్టి మొత్తం వైశ్యంగా చేతికి వచ్చే వీలుకనపడదు. కాలం అనేది మీ గౌరవాన్ని కాపాడుతుంది. పడవలసిన చోట పడిన తరువాత, చివరి నిమిషంలో కొంత సహాయం మనకూరుతుంది. శక్తికి మించిన పనులు పైన పెట్టుకోనవద్దు. ఈ వారం బట్టలు, తినుబండారాలు పరిగిగా కొంటారు. వృత్తి, వ్యాపారాలు లేటు పడకుండా సాగుతవి. బంధువులు సహాయం చేస్తారు. 23. 26 తేదీలలో అలసట. డబ్బు చిక్కులు.

కన్య : ఉత్తర 2. 3. 4 పా. హస్త చిత్త 1. 2. పా

మీ ఆలోచనలు నాగకుండా కొందరు అడ్డుపడుతూ వుంటారు. దాని జాగ్రత్తగా వుండాలి. మీ ప్రయత్నాలు ముందుకు నాగడానికి అవసరమయిన హంగులన్నీ కూర్చే పడుతుంటారు. అప్పులు మీకు సహాయం చేస్తారు. వ్యవహార రంగంలో విజయవంతంగా వుంటుంది. చిక్కు వ్యవహారాలు పరిష్కారమవుతవి ఈ వారం ఒక బంధువు మీకు క్రమకలిగిస్తాడు. మీరెంత సహాయం చేసినా, ఆ బంధువు తృప్తి పడడు. భూములు, యిళ్ళు మొదలయినవాటిమీద ఈ వారం చిరిగా డబ్బు బిడ్డు పెడతారు. 20, 21 తేదీలలో డబ్బురాబడి; ఆప్తవర్గం సేవం.

తుల : చిత్త 3. 4 పా. విశాఖ 1. 2. 3 పా.

ఈ వారం మీ ప్రయత్నాలు చాల సుఖంగా నెరవేరుతవి. మొదట అనుకొన్నంత శ్రమ వుండదు. ప్రతిఫలాన్ని అడుగుతుంది మీకు కలిగించే వ్యవహారాలలో ఆశ్చర్యకరంగా అనుకూలత అరుగుతుంది. ఈ వారం మీకు గ్రహబలం అనుకూలంగా వుంటుంది. పైన పెట్టుకొన్న ప్రయత్నాలు ఆటంకాలు లేకుండా నెరవేరుతవి. వృత్తి, ఉద్యోగాలలో ఉన్నతస్థితి వస్తుంది. కొత్తగా వ్యాపారాలు ప్రారంభిస్తారు. ఉద్యోగం సంపాదిస్తారు. కుటుంబంలో వంతోషకరంగా అనిపించే సంఘటనలు జరుగుతవి. 23-24 25 తేదీలు చాల అనుకూలమైన రోజులు.

వృశ్చికం : విశాఖ. అనూరాధ. జ్యేష్ఠ పా. 4

సాహసాలు చేస్తారు. ఆ సాహసాలు సత్ఫలమయిన ఫలితం యిస్తవి. అలాగని, "మీరు సాహసాలు చెయ్యండి" అని ప్రోత్సాహం మివ్వము. మీరు మీ మాటల మీద చాల సంయమనం కలిగివుండాలి. తొందర పడరాదు, పనవద్దు. ఏ సందర్భంలోను, ఎవరి మనస్సును మాటలతో బాధపెట్టవద్దు. ఈ వారం మీ ధనాదాయం బాగుంటుంది. రావలసిన బాకీన్నా యెక్కువ డబ్బు వస్తుంది. ఆస్తి, వస్తువులు సంపాదించడంలో చిక్కులు తలెత్తినా, పద్దుతారు. 21. 22 తేదీలలో దూరపు బంధువులు; బంధువులతో వివాదాలు.

ధనుస్సు : మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 పా.

ఈ వారం డబ్బు బిడ్డు చాల యెక్కువగా వుంటుంది. ఈ వారం మీకు ఉత్సాహం కలిగించే అవకాశాలు మీ సహవాసం లోకి వస్తారు. వారి పంతోవంతోపం శక్తి సామర్థ్యాలు ఆలోచించకుండా పెద్ద బిడ్డలు పైన పెట్టుకొంటారు. వ్యవహారాలలో అనుకూలంగా వుంటుంది. అధికారులు అనుకూలులు కూడా మీకు సహాయం చేస్తారు కుటుంబంలోని ఒకరికి గురించి వారం మొదట్లో ఆందోళనగా వున్నా రెండవవారంలో ఆ ఆందోళన తొలగుతుంది. వృత్తి వ్యాపారాలు ఉత్సాహవంతంగా సాగుతవి 24 25 తేదీలలో ఆదినపు బాధ్యతలు; మిత్రుల సహాయం.

మకరం : ఉత్తరాషాఢ 2. 3 4 పా శ్రవణం, ధనిష్ఠ 1 2 పా

కుటుంబంలో విభేదాలు ఆశాంతి కలిగిస్తాయి. చిక్కులను తొలగించడానికి మీ తరప్రయత్నించినా, కొత్త చిక్కులు తలెత్తుతూ వుంటవి. ఈ వారం మీరు డబ్బుకు ఇబ్బందిపడరు. అప్పు విధాలా డబ్బు రాబడి బాగుంటుంది. బంధువులు, మిత్రులు మీకు హంగు, అండగా వుంటారు. అధికారులు, వ్యవహారరంగంలో సహాయం చేస్తారు ఉద్యోగంలో మిమ్మల్ని పైకి తీయడానికి ప్రయత్నిస్తారు. కుటుంబానికి లాభాన్ని ఆశించి మొదలయినవని సంపాదించగలుగుతారు. కుర్యోగాల్లో వలందరంలో అడుగు ముందుకు నాగదు. 20. 21 తేదీలలో దండగ గిలు; త్రిప్పట; వ్యవసనంతో చికాకులు

కుంభం : ధనిష్ఠ 3. 4 పా శతభిషం పూర్వాభాద్ర 1. 2. 3. పా.

ఈ వారం మీకు యెక్కువ అనుకూలంగా వుంటుంది. అందరు మీ ఆలోచనలకు ప్రతికూలత చెబుతారు. విరుద్ధాభిప్రాయపడుతూ వుంటారు. ఆరుగుగులుతారు. మీ బుద్ధికి పేదవయిక్కువగా కలిగిస్తారు. అందువల్ల మీకు చాల సహనంతో వుండాలి. ఆలోచనలను బయటపెట్టరాదు. ఈ వారం ఉద్యోగ వ్యాపారాలమీద యెక్కువ శ్రద్ధ చూపాలి. వస్తువులు, యంత్రాలు, ఆస్తికొనే ప్రయత్నాలు ఈ వారం క్రమకలిగినవి. ధనాదాయం సంతృప్తికరంగా ఉండదు. 20. 21. 22 తేదీలలో విరుద్ధాభిప్రాయమయిన వార్తలు; డబ్బు యిబ్బందులు.

మీనం : (పూర్వాభాద్ర. 4 పా. ఉత్తరాభాద్ర. రేవతి)

ఈ వారం వంతోషకరంగా వుంటుంది. మీ ఆలోచనలు తృప్తికరంగా పరిణమిస్తవి. వృత్తి, ఉద్యోగాలలో మీరు క్రమవిడనీ గౌరవం సంపాదించుకొంటారు డబ్బు రాబడికూడా లేటు లేకుండా వుంటుంది. వ్యాపారాలలో మీరు చేసే ఆలోచనలు పొరపాటు లేకుండా అమలు అడుగుతవి. సంఘంలో మెప్పు పొందుతారు యంత్రాల వల్ల. యిళ్ళు మొదలయిన ఆస్తిపర్లా లాభం వస్తుంది. ఈ వారం అతిథుల తాకిడి ఎక్కువగా వుంటుంది. కుటుంబానికి అనుకూలమవుతవి. 24. 25 తేదీలు యెక్కువ అనుకూలమయిన రోజులు.

పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147-11 డి. బాలాజీనగర్. మద్రాసు-14

వేలం ప్రకటన

విశాఖపట్నం ఫారెస్టు డివిజనులోని

విశాఖపట్నం ఫారెస్టు డివిజనులోని పనుగుడు కర్ర కూపు, వెదురుకూపులు నరికిన చేరు కలప, జీడిమామిడి రోటలు యొక్క, మామిడి రోటలయొక్క, అనాస రోటలయొక్క ఫలసాయము తే 25-1-74 ఉదయం 11-00 గంటలకు విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసులో విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేగాని వారి అనుమతిన ఏ ఇంచార్జి ఆఫీసరు వారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును.

వివరములకై విశాఖపట్నం ఫారెస్టు డివిజనులోను, లేక ఏ రేంజి ఆఫీసరు దగ్గరనూ పోస్టుద్వారా లేక స్వయముగా నైనా ప్రదింపవచ్చును.

(సం) ఎస్. పాండురంగారెడ్డి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
విశాఖపట్నం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

బహిరంగ వేలం నోటీసు

కాకినాడ ఫారెస్టు డివిజనులోని చిల్లర పలసాయములు. బీడీ ఆకులు (తుపికి ఆకులు), జీడి మామిడి ఫలసాయము పరియు సద్విత్తాల (నరుగుడు) పాటలు కాకినాడ జిల్లాలో అటవీ శాఖాధికారిగారిచే గాని, వారి అనుమతి పొందిన వేరొకరిచే గాని, కాకినాడలో యున్న వారి కార్యాలయపు ఆవరణలో 21-1-74 వ తేదీ ఉదయం 11-00 గంటలకు మొదలుకొని బహిరంగముగా వేలము వేయబడును.

వివరములు కాకినాడ జిల్లా అటవీ-శాఖాధికారిగారి కార్యాలయము నుండి వ్యయముగా గాని, ప్రాత మూలకముగాగాని పొందవచ్చును.

కాకినాడ జి. సుధాకరరెడ్డి,
తి 5-1-74 జిల్లా అటవీ శాఖాధికారి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్,
హైద్రాబాద్.

టెండరు నోటీసు

1973-74 సంవత్సర కాలమునకు గవర్నమెంటు సిరామిక్ సర్వీసు సెంటరు, రాజమండ్రి వారికి కావలసిన 150 మెట్రిక్ టన్నుల షెల్ఫ్‌పేర్ సోపులు సప్లయి చేయుటకుగాను టెండర్లు పేపర్ ఆఫీసర్, గ్రాఫైట్ క్రూసిబుల్ ఇండస్ట్రీస్, రాజమండ్రి వారికి 12-2-1974 నాటికి లేదా ఆ రోవుగాని చేరునట్లు దిగువ సంతకము దారునిచే కోరబడుచున్నవి.

సెంటరుకు ఇన్‌స్ట్రక్టర్‌లో దాటుగా నిర్ణీత టెండరు ఫారములకు రు. 5-20 లు మనీఆర్డరు ద్వారాగాని లేదా నగదుగా చెల్లించి పేపర్ ఆఫీసర్, గ్రాఫైట్ క్రూసిబుల్ ఇండస్ట్రీస్, రాజమండ్రి వారి నుండి 11-2-74 రోవు పొందవచ్చును.

టెండర్లు 13-2-74 తేదీ ఉదయం గం. 10 30 లకు దిగువ సంతకము దారునిచే మినిటేట్ చేయబడిన అధికారిచే అప్పటికి హాజరు అయిన టెండరుదార్లు లేదా వారి ప్రతినిధుల సమక్షములో తెరవబడును.

సం/——
ఏర్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ. సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు నెల్లూరు. టెలిఫోను నెంబరు : 1085

సవరణ నోటీసు నెంబరు :
11422/ D1/72/ తేది:7-1-74

చిట్ టెండరు నోటీసు
నెంబరు : 12/73-74
తేదీ 11-12-1973 నకు గాను

సవరణ

పైన ఉదహరించిన టెండరు నోటీసులో కనపరచిన క్రింది పనులకు టెండర్లు తీసికొనుటకు గడువు తేదీ 22-1-74 నుండి 16-2-74 తేదీకి పొడిగించడమైనది.

1. నెల్లూరులో కోర్టు భవనము నిర్మించుట
2. కుదనపల్లిలో సబ్‌కోర్టు యొక్క కోర్టు భవనము నిర్మించుట

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు తేదీ 5-2-74 సాయంత్రము 5-00 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో ఏర్పరిచికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు తేదీ 7-2-74 నుండి 12-2-74 వరకు ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

వరా:-ఇతర నిబంధనలలో ఏ లాంటి మార్పులు లేవు.

సయ్యద్ దాదాషా మొహిద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

"అన్నమాచార్య విగ్రహం తిరుపతిలో ప్రతిష్ఠించాలి"

తాళ్ళపాకలో బెజవాడ గోపాలరెడ్డి సూచన

రాజంపేట, జనవరి 19— కడప జిల్లా రాజంపేట తాలూకాలోని తాళ్ళపాక గ్రామం తర్వాలోన ఒక గొప్ప సాంస్కృతిక, విద్యా విషయిక, మత సంబంధమైన యాత్రాస్థలంగా జాతీయస్థాయిలో రూపొందగలదన్న ఆశాభావాన్ని రాష్ట్ర సాహిత్య అకాడెమి అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల తాళ్ళపాక గ్రామంలో అన్నమాచార్య గ్రంథాలయాన్ని ప్రారంభిస్తూ వ్యక్తం చేశారు.

